


16వ పేజీలో...


## కన్నుల పండుగగా రామయ్య కళ్యాణం


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 25, జనవరి 2024 16 పేజీలు


# ఉత్తుత్తి ఫ్రూట్‌తో రూ.32 కోట్లు..



# హాంఫట్?

- 32వేల టన్నుల ఎఫ్ఎఫ్‌బి ఎక్కడి నుంచి వచ్చింది
- చట్టం ప్రకారం "ట్రేడింగ్" చెల్లుబాటవుతుందా
- సిఐడి ఎంక్వయిరీ కోరుతూ హైకోర్టులో రిట్‌పిటిషన్
- విచారణకు అనుమతించిన న్యాయస్థానం
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- అశ్వారావుపేట ఆయిల్‌పాంజోన్ రైతుసంఘ సంచలనం

## తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌లో భారీ కుంభకోణం

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌లో భారీ కుంభకోణం వెలుగుచూసింది. అసలు ఫ్రూట్ లేకుండానే ఉన్నట్లు చూపించి ఏకంగా 32వేల టన్నుల ఎఫ్ఎఫ్‌బి కి రూ.32 కోట్ల బిల్లులు కాజేశారంటూ తెలంగాణా ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్‌పాం గ్రోయర్స్ సొసైటీ అధ్యక్షులు తుంబూరు.ఉమామహేశ్వరరెడ్డి.,తెలంగాణా హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. దీన్ని గౌరవ న్యాయస్థానం రిట్‌పిటిషన్ నెంబర్: 1060/2024 ద్వారా విచారణకు స్వీకరించి ప్రతివాదుల కౌంటర్‌కి ఆదేశించడంతో., రైతాంగం ఉలిక్కిపడింది.



2 లో..



16వ పేజీలో...

## పకడ్బందీగా గణతంత్ర వేడుకల ఏర్పాట్లు చేయాలి

### పరిశీలించిన కలెక్టర్ ప్రియాంక అల

కొత్తగూడెం, జనవరి 24 - ప్రభాతవార్త: గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు. బుధవారం ప్రగతి మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ నెల 26వ తేదీన శుక్రవారం ఉదయం 9 గంటలకు ప్రగతి మైదానంలో జరగనున్న వేడుకలకు అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని చెప్పారు. వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలు వీక్షణకు ఆకర్షణీయంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు.



16వ పేజీలో...

## సరిహద్దు భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

మైనింగ్ టీఎస్ఎండీసీ శాఖల అవినీతి బాగోతంపై..

## విజిలెన్స్, ఇంటెలిజెన్స్ ఆరా

**భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త , ప్రతినిధి :** అవినీతికి మరో పేరు మైనింగ్ టీఎస్ఎండీసీ శాఖలు అనే శీర్షికతో ఈ నెల 20వ తారీఖు శనివారం వార్త పత్రికలో ప్రచురితమైన కథనాలపై విజిలెన్స్, ఇంటెలిజెన్స్ శాఖలు ఆరా తీసినట్లు తెలిసింది. ఇట్టి ఆరోపణలపై ఇంటెలిజెన్స్ శాఖ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. వార్త కథనంలో వచ్చిన సమాచారాల ఆధారంగా పరిశీలించగా మైనింగ్ శాఖలో పనిచేసే కీలకమైన అధికారులు ఒకరు 2016, మరోకరు 2020 నుండి, అదేవిధంగా టీఎస్ఎండీసీలో పనిచేస్తున్న ఒక కీలక అధికారి 2019 నుండి విధులు నిర్వహిస్తున్నట్లుగా తెలియవచ్చింది.


వార్త

అవినీతికి మరో పేరు

మైనింగ్, టీఎస్ఎండీసీ శాఖలు

2 లో..

ఈ నెల 20న వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనం..

# ఉత్తుత్తి ఫ్రూట్‌తో రూ.32 కోట్లు హాంఫట్ ??

(మొదటి పేజీ తరువాయి..)

దీనికి సంబంధించి పిటిషనర్ కోర్టుముందుంచిన అభియోగాలిలా ఉన్నాయి.

**లేని ఫ్రూట్ ఉన్నట్లు చూపించారు :**

మహేశ్వరరెడ్డి సమర్పించిన అఫిడవిట్ అంశాలివి. తెలంగాణా ఆయిల్‌పాం చట్టంలోని సెక్షన్11ఆఫ్‌ది ఎక్ట్-3ఆఫ్ 1993 సబ్‌సెక్షన్(2) ప్రకారం చాలా స్పష్టంగా పామాయిల్ ఫ్యాక్టరీ పరిధిలోని నిర్ణీత ప్రాంతాన్ని అధికారికంగా కేటాయిస్తారు. కానీ ఇందుకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు కి చెందిన ఒక మహిళకు పై చట్టానికి విరుద్ధంగా ఎఫ్‌టి-001.,ఎఫ్-4104 నెంబర్లతో రెండు ఫ్రూట్‌కోడ్స్ తెలంగాణా భూభాగంలో టిఎస్ ఆయిల్‌ఫెడ్ కేటాయించింది. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలో ఈమెకు 2.30 ఎకరాల (రెండెకరాల ముప్పయిసెంట్లు) పామాయిల్ గార్డెన్ ఉన్నట్లు అందులో చూపించారు. మా సంఘం లోతుగా విచారణ జరిపితే అసలు ఈ మహిళకు ఆ చుట్టుపక్కల ఎక్కడా సెంటు సాగు భూమి లేదు. అయినా ఈ ఫ్రూట్‌కోడ్‌ల మీద "జనవరి-2020 నుంచి అక్టోబర్-2021" మధ్యన అంటే 20 నెల్ల వ్యవధిలో ఏకంగా 32వేల మెట్రిక్‌టన్నుల ఫ్రెష్‌ఫ్రూట్‌బంచెస్ ని ఫ్యాక్టరీలకు సరఫరా చేసినట్లు చూపించారు. ఇందుకుగాను రూ.32కోట్ల బిల్లుల చెల్లింపులు జరుగగా, ఈ పేమెంట్‌లో అత్యధికంగా రూ.2.5కోట్లు కేవలం ట్రాన్స్‌పోర్ట్ కే కేటాయించారు. నిజానికి ఇంత ఫ్రూట్ రావాలంటే 29వేల ఎకరాల సాగు భూమి ఉంటేనే సాధ్యపడుతుంది. కానీ ఆ ఎఫ్‌కోడ్స్ మీద ఫెడరేషన్ చూపించించి 2ఎకరాల30 సెంట్లు మాత్రమే. ఇందులో పెద్ద కుంభకోణం జరిగిందని మా సంఘం అనుమానించి పలుమార్లు ధర్నాలు చేయడంతో పాటుగా 30.12.2021 తేదీన ఈ రిట్‌లోని మొదటి ప్రతివాది రాష్ట్రవ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శికి విచారణ కోరుతూ రిప్రజెంటేషన్ ఇచ్చాం. 3 వ ప్రతివాది అయిన తెలంగాణా ఆయిల్‌ఫెడ్ ఎండి ని ఇందుకు బాధ్యుల్ని చేసి విచారించాలని తాము అందులో కోరాము. ఇదంతా "కల్పిత ఫ్రూట్(ఫిక్టీషియస్‌ఫ్రూట్)".,"లేని ఫ్రూట్ (నాన్‌ఎక్జిస్టెంట్‌ఫ్రూట్), అనే భావనతో 18.10.2023న డిఆర్‌ఓకి తాము సమాచారహక్కు చట్టంకింద దరఖాస్తు చేశాం. 27.10.2023 తేదీన దానికి జవాబు వచ్చింది. ఆర్‌ఓసి నెంబర్: 0840/64/జికెఎం/2022-తేదీ:22.03.2022 ప్రకారం ఐదుగురు సభ్యుల ఆడిట్ బృందాన్ని విచారణకు నియమించినట్లు, వాళ్ళు సమగ్ర విచారణ జరిపి తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు ఆ జవాబులో అధికారులు వెల్లడించారు. అయినా ఏవిధమైన చర్యలు లేనందున గత్యంతరం లేని పరిస్థితుల్లో మేము ఈరోజున న్యాయ స్థానాన్ని ఆశ్రయించాము. ఇది రైతులందరి ప్రయోజనాలను, ప్రతిఫలాలను దెబ్బకొట్టే భారీ కుంభకోణం, దీనిపై "సిఐడి" విచారణతో బాటుగా, "ఆర్-3" ఎండి ఆయిల్‌ఫెడ్ వారికి సంబంధించిన 01.11.2019 నుంచి 30.10.2021 మధ్య కాలపు రికార్డులన్నీ స్వాధీన పరచుకుని "ఫోరెన్సిక్ ఆడిట్" జరిపించేలా ఆదేశించాలని విజ్ఞప్తి. ఇదీ స్థూలంగా ఈ రిట్‌పిటిషన్‌లో పిటిషనర్ చేసిన వాదన. ఇందులో వ్యవసాయ-ఉద్యానశాఖల కమీషనర్లు, ఎండి ఆయిల్‌ఫెడ్, ఖమ్మం-భద్రాద్రి జిల్లాల కలెక్టర్లు, ఉమ్మడి జిల్లాల వ్యవసాయాధికారులను ప్రతివాదులుగా చేర్చారు. విచారణ కొనసాగుతుంది. చివరికి నిజాలు ఎటువైపు ఉంటాయో గౌరవ న్యాయస్థానం చెప్పాల్సిందే. అయితే ఆయిల్‌పాం ఎక్ట్‌లో రైతు-ఫ్యాక్టరీ తప్ప.,ట్రేడర్ అనే పాత్ర లేదనే వాదన కూడా ఇక్కడ ప్రధానం. ఈవిషయంలో కూడా లీగల్‌ఎండ్ వస్తేనే తప్ప, వ్యవహారం కోర్టు పరిధిలోకి వెళ్ళింది కాబట్టి మనం ఇంతకుమించి వ్యాఖ్యానించడం కూడదు.

## మైనింగ్ టీఎస్ఎండీసీ శాఖల అవినీతి బాగోతంపై విజిలెన్స్, ఇంటెలిజెన్స్ ఆరా

(మొదటి పేజీ తరువాయి..)

అంతేకాకుండా మైనింగ్ శాఖలో అన్ని తానై నిర్వహిస్తున్న ఆ శాఖ కింది స్థాయి ఉద్యోగి సంవత్సరాల తరబడి ఇదే కార్యాలయంలో పాతుకుపోయి అవినీతి బాగోతాలకు సుత్రదారిగా మారాడమే సమాచారం కూడా సేకరించినట్లు తెలియవచ్చింది. ఈ ఇరు శాఖల కార్యాలయాల పనితీరుపైన, బదిలీలు కాకుండా కుర్చీలలో అతుక్కుపోయి సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్న వారిపైన సమగ్రంగా విచారణ చేపట్టిన ఇంటెలిజెన్స్ అధికారులు పై స్థాయి అధికారులకు నివేదిక పంపించినట్లు సమాచారం.

## క్లాప్ కొట్టి సినిమా షూటింగ్ ప్రారంభించిన కొండా

*పోచమ్మ మైదాన్, జనవరి 24, (ప్రభాతవార్త*



ప్రముఖ నటి శ్యామల గణేష్ సమర్పణలో నిర్మిస్తున్నటు వంటి పోస్ట్ ప్రొడక్షన్-1 సినిమా షూటింగ్ హన్మకొండ రాంనగర్‌లోని కొండా దంప తుల నివా సంలో బుధవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు క్లాప్ కొట్టి పోస్ట్ ప్రొడక్షన్-1 సినిమా షూటింగ్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సినిమా దర్శకుడు పార్ధసైనా, (మునుపటి సినిమా మేకసూరి) హీరో ఆర్వీ చౌదరి, హీరోయిన్ ప్రియాంక రెహానా, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు, సినిమా యూనిట్ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. సినిమా మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కమిటీ

*పోచమ్మ మైదాన్, జనవరి 24, (ప్రభాతవార్త*



ఇటీవల జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఎన్నికల్లో గెలిచిన నూతన కమిటీ వారు బుధవారం వరంగల్ పోలీసు కమిషనర్ (సిపి) అంబర్ కిశోర్ ఝూను, సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారిని మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నూతన కమిటీకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. గ్రేటర్ నగరంలో క్రైమ్ ఆపడానికి పోలీసు ప్రజల మధ్య వారధిగా ఉంటూ మీ సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా ఉర్దూ జర్నలిస్టు అధ్యక్షులు మహ్మమద్ సాజిద్ పాషాతో పాటు జనరల్ సెక్రటరీ ఎం.ఎ.నయిమ్, ట్రెజరర్ ఎండి.అమీర్, గౌరవ సలహాదారులు వహీద్ గుల్షన్, ఎస్ఎం సయిద్, ఇస్మాయిల్ జాబి, వైస్ ప్రెసిడెంట్ ఎండి.మునవార్, ఎండి.అక్రమ్, జాయింట్ సెక్రటరీ రియాజుద్దీన్, ఆర్గనైజర్ సెక్రటరీ నిజాం, జబ్బి, అంజత్, రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్‌ను నియంత్రిద్దాం

## పర్యావరణాన్ని కాపాడుకుందాం సికెఎం ప్రభుత్వ కళాశాలలో ప్లాస్టిక్‌వాడకంపై అవగాహన సదస్సు

*పోచమ్మ మైదాన్, జనవరి 24, (ప్రభాతవార్త*



వరంగల్ నగరంలోని దేశాయిపేట్ సికెం ప్రభుత్వ కళాశాలలో ప్లాస్టిక్ వాడకంపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా 10 (టి) బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అజయ్ నంద కందూరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ మహమ్మారి మన నిత్యజీవితంలో ఒ భాగమైపోయిందన్నారు. ప్లాస్టిక్ బక్కెట్, డబ్బాలు, సంచులు ఇలా ఇంట్లో ఏ మూల చూసినా కచ్చితంగా ఏదో ఒక రూపలో ప్లాస్టిక్ కనిపిస్తూనే ఉందన్నారు. అయితే ప్లాస్టిక్ వస్తువుల కన్నా నిషేధిత ప్లాస్టిక్ సంచుల వాడకమే ప్రమాదమని సూచించారు. ప్లాస్టిక్ సంచులను విచ్చలవిడిగా వాడి పడేయడం ద్వారా రీ సైకిల్ చేసే అవకాశం లేపోవడం వలన భవిష్యత్‌లో పెను ప్రమాదం ఎదురవుతుందని హెచ్చరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శశిధర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచుల తయారీలో వివిధ రకాల రసాయ రంగులు, ప్లాస్టిజైజర్లు కలుతున్నారన్నారని, రసాయన రంగుల్లో ఆరోగ్యానికి హాని చేసే క్యాడ్మియం, సీసం వంటివి ఉండి ఇవి భూమిలో కలిసి పోవు అలాగే భూ సారాన్ని నాశం చేస్తాయన్నారు. ప్రతి ఏడాదిరెండు మిలియన్ల పక్షులు, సముద్ర జీవులు కేవలం ప్లాస్టిక్ సంచుల వలనే చనిపోతున్నాయని అందువల్ల ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా నిషేధించి ఆ స్థానంలో జనపనార సంచుల వాడకాన్ని పెంచాలని కోరారు. ముఖ్యంగా ఫ్రిబవరిలో జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలో ప్లాస్టిక్ వినియోగం తక్కువ చేయడమే లక్ష్యంగా కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు వారి భావి తరా లకు ముప్పు రాకుండా చూసు కుంటా మని, అందరికీ ప్లాస్టిక్ విని యోగంపై అవగాహన పెంచు తామని ప్రతిజ్ఞ చేయి ంచారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కమాండర్ సతీష్ కుమార్, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పార్టీ బలోపేతంపై కాంగ్రెస్ అదిష్టానం ఫోకస్

***ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:***

తెలంగాణలో కర్ణాటక ఫార్ములాను పాటించి వ్యూహాత్మకంగా అడుగులు వేసి కాంగ్రెస్ అదిష్టానం తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం విధితమే. పార్లమెంట్ ఎన్నికల తో పాటు లోకల్‌బడీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించేందుకు తెలంగాణపై కాంగ్రెస్ అదిష్టానం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగానే నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగు గ్రామబూత్ లెవల్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జు న్‌ఖర్గే, తెలంగాణ ఇంచార్జి.... హాజరు కానున్నా రు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కొంత మేరకు సఫలీకృత మయ్యారని రాజకీయ విశ్లేషకులు భావిస్తు న్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం రేవంత్‌టీమ్, పార దర్శకమైన ప్రజాపా లన అందించ డానికి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడానికి గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించిన విషయం తెలిసిందే. కాగా కోటికి పైగా ప్రజలు దరఖాస్తులు పెట్టుకోగా వాటి అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. కాగా దేశవ్యాప్తంగా ఏప్రిల్‌లో జరుగుతు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో ఉన్న 17 స్థానాలను తమ ఖాతాలో వేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డితో సహా ఏఐసిసి అదిష్టానం వ్యూహారచన చేస్తోంది. గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామ బూత్ లెవల్ కన్వీ నర్లతో పాటు మండల జిల్లాస్థాయి కమి టీలను తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు సీఎం రేవంత్‌రెడ్డి గతంలోనే పటిష్టం చేశారు.

మరింత పార్టీ బలోపేతా నికి గ్రామాల నుండి హైదరా బాద్‌కు తరళిరావాలని అది ష్టానం పిలుపు నివ్వడంతో గ్రామా లలో ఉన్న కాంగ్రెస్ సైనికు లు పార్టీ శ్రేణులు ఎల్‌బీ స్టేడి యంలో జరు గుతు సభకు ఒరుగల్లు ఉమ్మడి జిల్లా నుండి భారీగా తరళ నున్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన జోష్ నెలకొంది. కాగా వరంగల్ ఉమ్మడి జిల్లాలో వరంగల్ మహబూబాబాద్ రెండ్లు పార్లమెంట్ స్థానాలను ఉండగా ఈ స్థానాలను కైవసం చేసుకోవటానికి కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. కాంగ్రెస్ అదిష్టానం గెలుపు గుర్రాలకే టిక్కెట్ కేటాయించాలని తెలుస్తోంది.

## రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే దొంతి

*నర్సంపేట, జనవరి 24, (ప్రభాతవార్త*

హైదరా బాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచి వలయంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభా కర్‌ని వారి ఛాంబ ర్‌లో కలిసి నియోజ కవర్గ అభివృద్ధికి సంబం ధించిన పలు విష యాలపై నర్సం పేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చర్చించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ తదితరులు పాల్గొన్నారు.

# పట్వారిగూడెంలో ఫేక్ కాల్స్‌తో బెదిరింపులు

**- ఆధార్‌కార్డు ద్వారా లోన్ తీసుకున్నారంటూ బూతులు- ఓ కుటుంబాన్ని టార్గెట్ గా ఫోన్ కాల్స్- ఆందోళనలో ప్రజలు**

దమ్మపేట రూరల్,జనవరి24 ప్రభాతవార్త : ” హలో ... మీది పట్వారిగూడెం కదా.. మీ ఆధార్ నంబర్‌తో మా బ్యాంకులో అప్పు ఉన్నట్లు ఆన్‌లైన్ ద్వారా చూపిస్తుంది. మర్యాదగా బకాయిలు చెల్లించండి. లేదా మీము ఇచ్చిన నంబర్‌కు కాల్ చేసి మిగతా వివరాలు తెలుసుకోండి. “అంటూ దాదాపుగ 40నిమిషాల పాటు కొందరి వ్యక్తులకు ఫేక్ కాల్స్ ద్వారా ఫోన్లు రావడంతో గ్రామస్థులు కొందరు భయాందోళనలో ఉన్నారు. అంతేగాక అట్టి లోను బకాయి మేము చెల్లిస్తామని బాధితుడు ఎవరైనా తిరిగి సమాధానం ఇస్తే ” అన్‌పార్లమెంటరీ భాషలో బండ బూతులు తిట్టడం, అడ్రస్ అడిగినా, లేదా మీ ఫోన్ కాల్ రికార్డ్ చేస్తున్నాం, ఎవరు మీరు...? అంటూ ప్రశ్నించినా కాల్ కట్ చేస్తున్నారు. ఇంతకీ ఎవరు ఇదంతా చేసేది...? ఆ ఒక్క కుటుంబానికే ఎందుకు బెదిరింపులు వస్తున్నాయనేది గ్రామస్థుల్లో భయాందోళన తో పాటుగా ఆసక్తికర చర్చగా మారింది. పట్వారి గూడెం గ్రామానికి చెందిన ఓ కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ కుమారుడు పేరును ఉపయోగిస్తూ వివిద గ్రామస్థులకు ఫోన్ కాల్స్ రావడం షుమారుగా రెండుడరోజులనుండి జరుగుతుంది. ముఖ్యంగా గ్రామపంచాయితీలో ఉన్న వార్డు సభ్యులు ముగ్గురికి, ఓ మహిళకు, మరొక గ్రామస్థులు



ఇద్దరికీ ఇలా ఫోన్‌కాల్స్ వచ్చాయి. ఆ ఫోన్ కాల్ యొక్క సారాంశం ఏమంటే ” మీది పట్వారిగూడెం కదా.. మీ పేరుతో ఉన్న ఆధార్ కార్డుతో మీరు ఓ వ్యక్తికి షూరిటీ ఇచ్చారు. ఇప్పుడు అతను మా అప్పు చెల్లించలేదు కాబట్టి మీరు సకాలంలో చెల్లించండి. అంటూ ఒక కాల్ రాగా మరొకరికి ” మీ పేరుతో ,మీ ఆధార్‌కార్డుతో లక్ష రూపాయల అప్పు చూపిస్తుంది. రికవరీ చేయాలి. వాయిదాలు కూడా కట్టడం లేదు, త్వరగా చెల్లించండి. అంటూ మరొక ఫేక్ కాల్ రావడంతో ఒకరి తర్వాత ఒకరుగా అందరూ కలిసి చర్చించుకోవడం మొదలుపెట్టారు. ఇంతకీ ఆ కాల్ ఎవరిది...? ఎక్కడి నుండి వచ్చింది...? బకాయి ఎలా చెల్లించాలి..? ఎక్కడ చెల్లించాలి...? ఏ బ్యాంకులో చెల్లించాలి...? బ్రాంచి ఎక్కడా...? అనే ప్రశ్నలు ఒక వ్యక్తి అడిగితే ఫేక్ కాల్ వచ్చిన ఫోన్‌కాల్‌ని కట్ చేస్తున్నారు. ఈ విషయం అంతా దావానంలా గ్రామంలో ప్రచారం కావడంతో ఆ కుటుంభ యజమాని మనస్థాపానికి గురయ్యాడు. అంతేగాక ఆధార్‌కార్డులు, ఫాన్‌కార్డులు సేకరించి నకిలీ అకౌంట్లతో ఆన్‌లైన్ యాప్ ద్వారా 30 లక్షల వరకు కాజేశారంటూ కొన్ని వెబ్ పేపర్లలో ,వాట్సాఫ్ గ్రూప్‌లలో హల్‌చల్ అవుతుండటంతో బాదితులు స్పందించాల్సి వచ్చింది. ఈ క్రమంలో ప్రభాతవార్త నేరుగా కోపరేటివ్ డైరెక్టర్ నివాసానికి వెళ్ళి వివరాలు సేకరించగా . వారికి ఈ విధంగా వచ్చే ఆరోపణలకు సంబంధంలేదన్నారు. తానొక పరువుగల కుటంబానికి చెందినవ్యక్తినంటూ ఆవేధన చెందారు. తన కుమారుడు హైదరాబాద్ లో చిన్నపాటి ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తున్నాడని ,వాడంటే మాకుటుంభం అంటే గిట్టని కొందరు ఆకతాయిలు ఈవిధమైన పుకార్లను, ఆరోపణలను తమపై వేసి తాత్కాలికంగా పైశాచిక ఆనందం పొనందుతున్నారని, వాస్తవం కానప్పుడు తామెవరికీ భయపడనవసరం లేదన్నారు. ఇట్టి విషయంపై హైదరాబాద్ లోని సైబర్ క్రైమ్ శాఖ పోలీస్ వారికి ఫిర్యాదు చేయనున్నట్లు తన కుమారుడు తెలిపారని అన్నారు. అంతేగాక స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నామని బాదితుడు తెలిపాడు.

# కుర్నవల్లి సొసైటీలో అవకతవకలపై విచారణ

**- ఫిర్యాదు దారులు హాజరు కాకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనం- కీలకంగా వ్యవహరించిన సీఈఓ**

*తల్లాడ, జనవరి 24, ప్రభాతవార్త*

కుర్నవల్లి సొసైటిలో అక్రమాలు జరిగాయంటూ ఫిర్యాదుల నేపథ్యంలో బుధవారం విచారణకు వచ్చిన అధికారుల ముందు ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. కుర్నవల్లి సొసైటీలో అక్రమాలు జరిగాయని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన నాయకులతో పాటు గ్రామస్థులకు సీఈఓ ముడుపులు చెల్లించినట్లు గ్రామంలో విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. ప్రధానంగా దీనిలో ఫిర్యాదుదారులు విచారణకు హాజరు కాకుండా సీఈఓ ఒగ్గు నరసింహారెడ్డి తనకు బైపాస్ సర్జరీ అయిందని తనకు ఇబ్బంది కలిగించవద్దని ఫిర్యాదు చేసిన డైరెక్టర్లతో పాటు గ్రామస్థుల ఇంటింటికి తిరిగి వేడుకుంటూ ప్రస్తుతం సొసైటీ ఆధ్వర్యంలో మిల్లు నిర్మాణం చేపడుతుండగా, వాటికి మంజూరైన డబ్బులు రూ. 15 లక్షల వరకు ముట్టజెప్పినట్లు కూడా ప్రచారం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సీఈఓతో పాటు కలకొడిమ సొసైటీలో సుదీర్ఘ కాలం పాటు సీఈఓగా పనిచేసి పదవీ విరమణ పొందిన తన సమీప బంధువు, తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కీలక పాత్ర పోషించినట్లు కూడా ప్రచారం జరుగుతుంది. ధాన్యం కొనుగోలు చేసిన రైతుల నుండి 5 నుండి 10 కేజీల వరకు తరుగు పేరుతో తగ్గించడం వలన దాదాపు రూ. 12



లక్షలకు పైగా రైతుల సొమ్మును సొసైటీ సిబ్బంది ఖాతాల నుండి రైతుల ఖాతాల్లో జమచేయడం వలన సీఈఓపై కఠిన చర్యలుంటాయనే ఉద్దేశంతో సీఈఓ ప్రాధేయపడినట్లు ప్రచారం జరుగుతుంది. ప్రధానంగా చైర్మన్ ధాన్యాన్ని కూడా తేమ శాతం ఎక్కువగా ఉన్నా కొనుగోలు చేయడంతో అప్పట్లోనే అధికారులు చైర్మన్, సీఈఓపై ఆగ్రహం వ్యక్తం చేయగా ఓ దశలో ధాన్యం కొనుగోలు చేయమని లిఖిత పూర్వకంగా ఉన్నతాధికారులకు లేఖ అందజేశారు. ఉన్నతాధికారుల విజ్ఞప్తి మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి వేరే సొసైటీలో ధాన్యాన్ని కూడా కమీషన్ల కోసం కక్కుర్తి పడి ధాన్యం కొనుగోలు చేశారని దీనిపై మరి కొందరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్దమవుతున్నారు. ఇదిలా ఉండగా కుర్నవల్లి ఏటిబి నుండి రైతుల ఖాతాలో జమ అయిన అకౌంట్ల నంబర్లను కూడా సేకరించి ఫిర్యాదు చేసేందుకు సిద్దమవుతున్నారు. అలాగే సొసైటీ ఆధ్వర్యంలో నిర్మాణం చేస్తున్న స్థలం కూడా కొంత ఆక్రమణకు గురైనా పాలకవర్గం ఏమీ చేయలేని నిస్సాహాయక స్థితిలో ఉన్నట్లు సొసైటీలోని పాలకవర్గ సభ్యులు కొందరు బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు. ఎందుకంటే సొసైటీలో అక్రమాలు జరిగాయి కాబట్టి రైతుల సొమ్మును పాలకవర్గం నుండి కొందరు మింగుతుండగా పాలకవర్గం కొనుగోలు చేసిన స్థలాన్ని తాము ఆక్రమించుకుంటే తప్పేముందని అనే ఆలోచనలో ఆక్రమణదారులున్నారు. ఏది ఏమైనా కుర్నవల్లి సొసైటీలో జరిగిన అవకతవకలపై త్వరలో సమగ్ర విచారణ జరపాలని బాధితులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు మరోసారి సిద్దమవుతున్నారు.

# ఉత్తమ సింగరేణి అధికారిగా జీఎం పర్సనల్ బసవయ్య

*కొత్తగూడెం, జనవరి 24 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థలో ఉత్తమ సేవలు అందిస్తూ ఎలాంటి సెలవులు లేకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, సంస్థ పురోగాభి వృద్ధికి తోడ్పాటును అందిస్తున్న వారి సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా వారిని సన్మానించి ప్రశంసా పత్రాలు, బహుమానాలు అందిస్తారు. ఇందులో భాగంగా ఈ నెల 26వ తేదీన జరిగే గణతంత్ర వేడుకల్లో జీఎం పర్సనల్ కే.బసవయ్య ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. 9.5.1988 సంవత్సరంలో సింగరేణి సంస్థలో ఆయన విధుల్లో చేరారు. 1.4.2014 సంవత్సరంలో ఏజీఎం పర్సనల్‌గా ఆయన పదోన్నతి పొందారు. ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీన ఆయన రిటైర్డ్ కానున్నారు. ఏడు సంవత్సరాల ఐదు నెలల పాటు ఆయన జీఎం పర్సనల్‌గా తన సేవలు అందించారు.



## నేరాలు-దారుణాలు

### పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి: జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ



*కొణిజర్ల,జనవరి24,ప్రభాతవార్త:*

పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ ఉపాధ్యాయులను ఆదేశించారు. కొణిజర్ల మండల పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లిపాడు ప్రాథమిక పాఠశాల పల్లిపాడు బస్‌స్టేషన్ పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఉపాధ్యాయులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని కోరారు. ఆయన వెంట సిసి మాధవరావు ఉన్నారు.

### ద్విచక్ర వాహనాలు ఢీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు..

*కల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త*

గత నెల 18వ తేదీన కల్లూరు మండలం దారుకా బంజర్‌లో ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై రఘు తెలిపారు. బచ్చలకూర శ్రీను అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనాన్ని నిర్లక్ష్యంగా, అతి వేగంగా నడుపుతూ జక్కుల నరసింహారావును ఢీకొట్టడంతో అతినికి తీవ్ర గాయాలయ్యాయి. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### అభివృద్ధికి సహకరించాలంటూ తుమ్మలకు విన్నపం



*అన్నపురెడ్డిపల్లి, జనవరి 24, ప్రభాతవార్త*

మండల అభివృద్దితో పాటు, సమస్యలను పరిష్కరించాలంటూ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావును మండల అధ్యక్షులు వనమా గాంధీ కోరారు. బుధవారం గండుగులపల్లిలోని ఆయనస్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలతో పాటు సీతారామా భూనిర్వాసితులకు అందవలసిననష్టపరిహారం గురించి ఆయన దృష్టికి తీసుకు వెళ్ళారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని తెలియజేశారన్నారు. గాంధీ వెంట స్థానిక నాయకులు చెన్నారావు, నర్సింహారావు, శ్రీనివాసరావు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

### హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

*అన్నపురెడ్డిపల్లి, జనవరి 24, ప్రభాతవార్త*



శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శశితాజ్ హోటల్‌ను బుధవారం స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ యజమాని మల్లెల రవిరాజా దంపతులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలుతెలియజేశారు. వ్యాపారంలో అభివృద్ది చెందాలని ఆకాంక్షించారు. ఈయన వెంట కాంగ్రేస్ పార్టీ మండలఅధ్యక్షులు వనమా గాంధీ, సర్పంచ్ పద్మ, నాయకులు పర్సా వెంకటేశ్వరరావు, చల్లా పుల్లయ్య, లక్ష్మారెడ్డి, రాము, వెంకట్రామిరెడ్డి తదితరులు ఉన్నారు.




# విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి: టీపీటీఎఫ్

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:*

విద్యారంగ పురోగతి, శాస్త్రీయ విద్యా విధానం, కామన్ స్కూల్ సిస్టం, శాస్త్రీయ వేతన వ్యవస్థ, ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు సుమారు ఎనిమిది దశాబ్దాల నుండి నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) ఫిబ్రవరి 11, 12 తేదీలలో ఖమ్మంలో రాష్ట్ర స్థాయి ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలను నిర్వహించడం జరుగుతుందని ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి తెలిపారు. విద్యా వైజ్ఞానిక మహాసభలకు సంబంధించిన గోడపత్రిక, స్టిక్కర్లు, ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన అనంతరం మునిగడప రామాచారి మాట్లాడుతూ.. అందరికీ అంతరాలు లేని సమాన విద్య ప్రజల హక్కు అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంతరాల విద్యను ప్రోత్సహించడం వలన సమాజంలో అంతరాలు ఏర్పడుతున్నాయని అన్నారు. కొఠారి కమిషన్ సూచనల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



విద్యకు సరిపడా నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం 2020 ప్రైవేటీకరణను, కార్పొటీకరణను బలోపేతం చేసే విధంగా ఉన్నదని, ప్రజాస్వామ్యం సామ్యవాదం, లౌకిక తత్వం, ఫెడరలిజం లాంటి రాజ్యాంగ లక్ష్యాలకు తిలోదకాలు ఇచ్చి, ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్రం తన గుప్పిట్లోకి తీసుకోవాలని కుట్ర జరుగుతుందని, మెరిట్ పేరుతో రిజర్వేషన్ల రద్దుకు పోనుకున్నదని సిల బసన హేతుబద్ధీకరణ పేరుతో విద్యలో ఆశాస్త్రీయ అంశాలను చెప్పించడం జరుగుతు ందని, ఈ విధానాలు సమాజానికి ఆరోగ్యం కాదని అన్నారు. మొదటిరోజు ఆరంభ సమావేశానికి ముఖ్యఅతిధిగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, శిశిష్ట అతిథులుగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి సీతక్క, జి.హరగోపాల్, ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, విద్యాశాఖ కమిషనర్ ఏ.శ్రీదేవసేనలు హాజరవుతారని, వక్తలుగా బుర్ర రమేష్, కోదండ రాం, ఏ.నరసింహారెడ్డి, కాసిం, ఎన్. వేణుగోపాల్, వై.అశోక్ కుమార్, బి.సంధ్య, విమలక్క, రవీందర్ తదితరులు హాజరవుతారని తెలిపారు. అధిక సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని మునిగడప రామాచారి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రాజు, జి.హరిలాల్, రాష్ట్ర కౌన్సిలర్ బి.ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి డి.ఉమాదేవి, వివిధ మండలాల ఉపాధ్యాయులు ముత్తమ్మ, రాములు, నాగభూషణం, ముత్తయ్య, రమేష్, లక్ష్మి, చంద్రకళ, రాణి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా దర్శి నియామకం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా తెలంగాణప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడిగా దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, రైతు దర్శి వెంకట సాంబశివరావును ఆ కమిటీ నియమించింది. ఈ మేరకు కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ ఏలూరి కోటేశ్వరరావు ఆదేశాలను జారీ చేశారు. ఈ ఆదేశాలను భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతులమీదుగా సాంబశివరావు అందుకున్నారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ .. రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధిష్టానం తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి రైతులు, రైతు కూలీల అభివృద్ధికి కృషి చేస్తానని, తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్యకు, ఉమ్మడి జిల్లా మంత్రులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ నల్లపు దుర్గాప్రసాద్, దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, పిలకా వెంకటరమణారెడ్డి, సోడె చలపతి, తెల్లం హరికృష్ణ, తోటమళ్ల సంగీతరావు, లంకా శివ,కనుబుద్ధి దేవా, పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలం సారపాకలో ఎస్పీ రోహిత్‌రాజ్ ఆదేశాల మేరకు బూర్గంపహాడ్ ఎస్సై రాజ్‌కుమార్ సారపాకలో హెల్మెట్ లైసెన్స్ ఇన్సూరెన్స్ నెంబర్ ప్లేట్ లేని వాహనాల యాజమానులపై చట్టప్రకారం ఫైన్‌లు విధించడం జరిగింది. ఎటువంటి కాగితాలు లేని వాహనాలను సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించడం జరుగుతుందని ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని వాహనదారులకు సూచించారు.

## విడిపోయిన రైల్వే బోగీలు

*చింతకాని ప్రభాతవార్త*

మండల పరిధిలో నాగులవంచ రైల్వే స్టేషన్ 113 గేట్ పరిధిలో విజయవాడ నుండి సికింద్రాబాద్ వైపు వెళుతున్న గూడ్స్‌రైలు బోగీలు ఒక్కసారిగా విడిపోయాయి. దీంతో పాతర్లపాడు, నాగులవంచ, రామాపురం,గోవిందపురం వద్ద వాహనాలు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ అంతరాయం కలిగింది. రైల్వే అధికారులు అప్రమత్తమై విడిపోయిన భోగీలకు లింకులు తగిలించుకుని రైలును అక్కడి నుండి కదిలించి అక్కడ ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. బోగీలు విడిపోయిన సందర్భంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని రైల్వే అధికారులు తెలిపారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎనిమియా ముక్త్ భారత్

*జనగామ టౌన్, జనవరి 24 ప్రభాతవార్త :*



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాలస్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా "ఎనిమియా ముక్త్ భారత్" కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ శ్రీదేవి బుధవారం జనగామ పట్టణంలోని ధర్మకంచలోగల జ్యోతిరావు బాపులే రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రారంభించారు. ఈసందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ బుధవారం నుంచి 8వ తరగతి నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి రక్తహీనతను గుర్తించడం జరుగుతుందని, లోపాలు ఉన్నవారికి మాత్రలు, ఇతర చికిత్సలు, ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అధిక రక్తహీనతతో బాధపడుతున్న వారిని ఆస్పత్రులకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎనిమిది ఆర్‌బీఎస్‌కె బృందాలు పాల్గొంటాయని డీఎంహెచ్‌వో తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్, ఆర్‌బీఎస్‌కె నోడల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీవాణి, పాఠశాల ప్రిన్సిపాల్ దేవయ్య, డాక్టర్ అశోక్, సాయికుమార్, కృపాకర్, ఫార్మాసిస్టులు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు అన్నిరంగాల్లో రాణించాలి

*తరిగొప్పుల, జనవరి 24 ప్రభాతవార్త :*



బాలికలు చదువుతోపాటు అన్నిరంగాల్లో లక్ష్యాన్ని ఎంచుకుని రాణించాలని ఎస్ఐ దూదిమెట్ల నరేష్ అన్నారు. మండలకేంద్రంలోని అబ్దుల్‌నాగారం గ్రామశివారు కస్తూర్బా గాంధీ బాలికల వసతి విద్యాలయంలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బుధవారం ఎస్ఐ నరేష్ పాల్గొని మాట్లాడుతూ బాలికలు సామాజిక అవగాహన, ఆత్మ సంరక్షణ విశ్వాసంతో ఎదగాలని, విద్య, ఆరోగ్యరంగాల్లో చురుకుగా ఉంటూ తాము కోరుకునే స్థాయికి చేరాలని పేర్కొంటూ సైబర్ నేరగాళ్లు, డయల్ 100, బాల్యవివాహాలు, సామాజిక మాధ్యమాల వాడకం తదితర అంశాలపై దాదాపు 130విద్యార్థి బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గౌసపాషా, ఎం.శ్రీనివాస్, పాఠశాల ఎస్ఓ రజిత, హేమలత, అరుణ, జ్యోతి, శోభారాణి, ఉపేంద్ర, సుహిత పాల్గొన్నారు.



## ఆలేటి ఎల్లమ్మ తల్లి ఆదాయం రూ.3.89లక్షలు

*పాలకుర్తి, జనవరి 24 ప్రభాతవార్త :*

మండలంలోని బొమ్మెర గ్రామ శివారులో జరిగిన ఆలేటి ఎల్లమ్మ జాతరకు వేలంపాట ద్వారా రూ.1.23లక్షలు, పట్నాలు రూ.59వేలు, పుట్టువెంట్రుకలకు రూ.6,500, హుండీ లెక్కింపు ద్వారా రూ.2లక్షల 6వేల 14రూపాయలు, మొత్తం ఆదాయం 3లక్షల 89వేల 114 రూపాయలు వచ్చినట్లు గ్రామసర్పంచ్ జలగం నాగభూషణం తెలిపారు.

## కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న పురస్కారం అభినందనీయం

*జనగామ టౌన్, జనవరి 24 ప్రభాతవార్త :*



బీహార్ మాజీ ముఖ్యమంత్రి, నాయిబ్రాహ్మణుల ముద్దుబిడ్డ, ఆదర్శప్రాయుడు కర్పూరీ ఠాకూర్ భారతరత్న రావడం బలహీనవర్గాల సమాజానికే కాకుండా యావత్ భారతదేశానికి ఆనంద దాయకమని జనగామ జిల్లా నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జిల్లెల్ల గణేష్, కొత్తపల్లి అభినాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయంకోసం నిర్విరామంగా కృషిచేసిన గొప్ప మహా నాయకునిగా పేరుపొందిన మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాగూర్ శతజయంతి సందర్భంగా భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో గౌరవించడం ఆనంద దాయకమన్నారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేశారు.

## కాంగ్రెస్‌పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

*తరిగొప్పుల, జనవరి 24 ప్రభాతవార్త :*



కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప రెడ్డి ఆదేశానుసారం మండల కోఆర్డినే టర్ వగలబోయిన యాదగిరి సమక్షంలో మండల పరిధిలో ని జాల్‌బాయి తండాలో నూతన గ్రామ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడుగా జరుపల రవి, ఉపాధ్యక్షుడుగా సభావట్ హన్మంత్, సలహాదారుడుగా భూక్య రమేష్, కోశాధికారిగా సభావట్ బాలును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షుడు జరుపుల రవి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పింగిలి ఇంద్రారెడ్డి, మంద చంద్రయ్య, పోషయ్య, దేవేందర్, రమేష్, బాలు, రవి, రాజు, హరిలాల్, సభావట్ శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

## మొక్కజొన్న సాగును పరిశీలించిన శాస్త్రవేత్తలు




ఎర్రుపాలెం,జనవరి 22, ప్రభాతవార్త :
మండలంలోని సాగులో ఉన్న మొక్కజొన్న పంటను మొక్కజొన్న పరిశోధన కేంద్రం రాజేంద్రనగర్, హైదరాబాద్ ప్రధాన శాస్త్రవేత్త డా॥ డి భద్రు, సీనియర్ శాస్త్రవేత్త డా॥ బి మల్లయ్య, స్థానిక వ్యవసాయ శాఖ అధికారి విజయభాస్కర్‌రెడ్డి, సాంకేతిక వ్యవసాయ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ఖమ్మం టి థాయారాజ్‌లతో కలిసి పరిశీలించారు. మండలంలోని ప్రస్తుతం మొక్కజొన్న వివిధ దశలలో అనగా భూమిలో గింజ పెట్టే దశ నుంచి కంకులతో గింజ పెట్టే దశ వరకు పరిశీలించారు. ముఖ్యంగా 45రోజుల పంట దశలో మొక్కజొన్నలు కత్తెర పురుగు ఆశించినట్లు గమనించారు. దీని నివారణకు క్లోరాంత్రని లిపోల్ మందు 80ఎంఎల్ లేదా స్పైనటోరం మందు 1000ఎంఎల్ ఎకరానికి 200లీటర్ల నీటికి కలిపి పిచికారి చేసి నివారించవచ్చని తెలిపారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే పంట మోకాలు ఎత్తులో ఉన్నప్పుడు 9పాళ్ళ ఇసుక, ఒక పాళ్ళ సున్నం కలిపి మొక్క సుడులలో వేసినట్లయితే తక్కువ ఖర్చుతో నివారించవచ్చని తెలిపారు. పంట పూత సమయంలో యూరియాతో పాటు పోటాష్ ఎరువులను అందించినట్లయితే గింజ నాణ్యత పెరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాజుపాలెం సర్పంచ్ బూసుపల్లి వెంకటరెడ్డి, సహకార సంఘ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి, ఎఈవోలు జిష్ణు, బాలకృష్ణ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు అతిథి అధ్యాపకుల వినతి



మరిపెడ,జనవరి24,ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 132ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా విధ్యను బోధిస్తున్న 1940మంది తమను కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని అభయహస్తం పథకంలో పెర్కొన్న విధంగా కన్సిడేట్ పేమెంట్ ఇచ్చి ఆటో రెన్యూవల్ చేయాలని కోరుతూ డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్‌కు బుధవారం మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు వినతిపత్రం అందజేశారు. సానుకులంగా స్పందించిన ఎమ్మెల్యే హామి అమలుకై తనవంతు కృషిచేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎం.వీరన్న, పి.రవి, కేదారి, వెంకటరెడ్డి, శ్రీనివాస్, పవన్ పాల్గొన్నారు.

## యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి




మహబూబాబాద్, జనవరి24,ప్రభాతవార్త
తెలంగాణ భవన నిర్మాణ కార్మికశాఖలో నమోదైన కార్మికుల పిల్లలకు ఎపిపిసి ట్రెనింగ్ వారు ఉచితంగా కెరీర్ గైడెన్స్, రెస్యూమ్ ప్రిపరేషన్‌పై బుధ వారం స్థానిక డిగ్రీ కళాశాలలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఓ.రమేష్, కళాశాల ప్రిన్సిపల్ డి.రాజులు మాట్లాడుతూ యువతలో నైపుణ్యం కొరతను తీర్చడం కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రొడక్టివిటి కౌన్సిల్ తెలంగాణ భవన నిర్మాణ కార్మికశాఖ ఆధ్వర్యంలో 41రకాల కంప్యూటర్ కోర్స్‌లను యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉచితంగా శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఈ శిక్షణను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు మెరుగు పర్చుకోవాలన్నారు.

## ఓటరు నమోదు అధికారుల సమావేశం



బోనకల్, జనవరి 24, ప్రభాతవార్త
జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా బిఎల్‌ఓలు, సూపర్‌వైజర్లతో తహసీల్దార్ పున్నం చందర్ బుధవారం సమావేశం నిర్వహించారు. 25న ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు రంగోలి, వ్యాసరచన, డిబేట్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో కొత్త, పాత ఓటర్ల, ప్రజాప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఫారం 6,7, 8 ద్వారా మార్పులు, చేర్పుల చిరునామా మార్పుల అంశాల గురించి అవగాహన కల్పించారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల నమోదులో భాగంగా 27వ తేదీ నాటికి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా కొత్తగా నమోదు చేసుకునే వారితో పాటు పాత ఓటర్లు కూడా తమ బూత్ పోలింగ్ స్టేషన్ ఆధారంగా వందశాతం నమోదు చేసుకునేలా చేయాలని సూచించారు. అదేవిధంగా మండలంలో పని చేస్తున్న అన్ని శాఖల ఉద్యోగులు నమోదు చేసుకునేలా చర్యలకు ఉపక్రమించాలన్నారు. ఈ జాబితాలను తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, బూత్ లెవల్ ఆఫీసర్సు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.


## టీఎస్‌యుటీఎఫ్ మండల మహాసభను జయప్రదం చేయండి



ఎర్రుపాలెం,జనవరి 24, ప్రభాతవార్త :
టీఎస్‌యుటీఎఫ్ మండల కమిటీ సమావేశం జడ్పీఎస్ఎస్ మీనవోలు నందు జరిగిన సమావేశంలో టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె నాగూర్‌వలి బుధవారం పేర్కొన్నారు. ఈ కమిటీ సమావేశం అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్‌కె నాగూర్‌వలి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు అనుమోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ.... అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ లక్ష్యాలతో ఏర్పడిన టీఎస్‌యుటీఎఫ్ మండల మహాసభను ఈ నెల 30వ తేదీన సీపీఎస్ ఎర్రుపాలెం నందు జరుగుతుందని వారు తెలిపారు. ఈ మహాసభలో ఉపాధ్యాయులు విద్యారంగం ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపైన చర్చ జరుగుతుందని నూతనంగా ఏర్పడినటువంటి ప్రభుత్వం వెంటనే ట్రాన్స్‌ఫర్స్, ప్రమోషన్లు చేపట్టాలని డీఎస్సీ నిర్వహించాలని వారు కోరారు. పాఠశాలలో స్కావెంజర్లను ప్రభుత్వమే నియమించాలని విద్యుత్ బిల్లులు చెల్లించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు అజయ్‌కుమార్, మండల కోశాధికారి ఎల్ నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు టి వెంకటకృష్ణ, ఎం నాగేశ్వరరావు, జి శ్రీనివాస్, మండల ఆడిటర్ ఎస్ సైదారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం మండల విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి

ఎర్రుపాలెం,జనవరి 24, ప్రభాతవార్త :
ఎర్రుపాలెం మండలంలోని గృహ అవసరాలకు విద్యుత్ వినియోగించే ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు తమ యొక్క కుల ధృవీకరణ పత్రాలను ఎర్రుపాలెం, మామునూరు ఏఈ కార్యాలయాలలో సత్వరం అందజేసి ఈ విద్యుత్ బిల్లులపై ప్రస్తుతం ప్రతినెల 101యూనిట్ల లోపు వచ్చు బిల్లు నుండి మినహాయింపు పొందవచ్చునని ఎర్రుపాలెం, మామునూరు సెక్షన్స్ అసిస్టెంట్ ఇంజనీర్స్ జి అనూష, ఆర్ శ్రీనివాసరావులు సంయుక్త ప్రకటనలో తెలిపారు.




## మిషన్ భగీరథ నీరు వృథా-పట్టించుకోని అధికారులు



బోనకల్, జనవరి 24, ప్రభాతవార్త
ఇది నయాగారా జలపాతం కాదు..మిషన్ భగీరథ పైపు పగిలి నీరు విరజిమ్ముతున్న దృశ్యం. మండలంలోని గార్లపాడు పంచాయతీ పరిధిలోని గల ఆర్ అండ్‌బి రోడ్డు పక్కన మిషన్ భగీరథ పైపు పగిలి మంచినీరు వృథాగా పోతుంది. కాని మిషన్ భగీరథ అధికారులు ఇటువైపు చూడకపోవడం వల్ల కొన్ని గ్రామాలకు మంచినీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది. అధికారులు తక్షణమే స్పందించి నీటి వృథాను అరికట్టాలని, ఈ విషయంపై గ్రామ సర్పంచ్ దారెల్లి నర్సమ్మ, ఎంపిటిసి సభ్యులు మొక్కపాటి అప్పారావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా మంచినీటి కొరతను రాకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కస్తూరిబా విద్యాలయంలో జాతీయ బాలికల దినోత్సవం



బోనకల్, జనవరి 24, ప్రభాతవార్త
మండలంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికల విద్య ప్రాముఖ్యత గురించి, బాలికల సమస్యల గురించి, నిత్య జీవితంలో వారికి ఎదురయ్యే సమస్యలను ఏవిధంగా ఎదుర్కోవాలో ఈ కార్యక్రమం ద్వారా వారికి అవగాహన కల్పించారు. విద్యార్థి దశలోనే చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్, మండలాభివృద్ధి అధికారి బయ్యారపు అశోక్, మండల విద్యాశాఖాధికారి దామల పుల్లయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలిక దినోత్సవ వేడుకలు

ఎర్రుపాలెం,జనవరి 24, ప్రభాతవార్త :
జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా జమలాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బాలికలకు బాలిక దినోత్సవం ప్రాముఖ్యతను బుధవారం వివరించారు. దీనిలో భాగంగా బాలికలు అన్ని రంగాల్లో బాలురతో పోటీ పడాలని పౌష్టికాహారం, ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలని, బాలురు, బాలికల మధ్య అసమానతలు పాటించకుండా సమానంగా ఎదగడానికి కృషి చేసేలా తల్లిదండ్రులను చైతన్య పరచడం, లింగ వివక్షకు గురి కాకుండా బాలికలు ఎదిగేలా ప్రోత్సహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, ఉపాధ్యాయులు నాగరాజు, హెల్త్ అసిస్టెంట్ శాయిరెడ్డి, ఎఎన్ఎం రత్నమాల, ఎంఎల్‌హెచ్‌పి కుమారి, అంగన్వాడీ టీచర్ లక్ష్మీ, ఆశాకార్యకర్తలు సునీత, నాగమణి, పార్వతి, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఏ రంగంలోనైనా నైపుణ్యం ప్రధానం : ఎమ్మెల్యే

ములకలపల్లి, జనవరి 24 (ప్రభాతవార్త) : ప్రస్తుత పరిస్థితుల్లో నైపుణ్యం ఉన్న వారికి ఏ రంగంలో ఉన్నా మంచి అవకాశాలు దక్కుతాయని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. మండల పరిధిలోని జగన్నాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేకువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని బుధవారం ఫౌండర్ వీరమనేని పూర్ణచంద్రతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ నైపుణ్యంతో పాటు విద్యార్థులు సమయ నిర్వహణ, లక్ష్యసాధన, మానవతా విలువలు, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, మెళకువలు, నాయకత్వ లక్షణాలు ఆత్మవిశ్వాసం వంటి లక్షణాలు కలిగి ఉండాలన్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసం




భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బత్తులఅంజి, పాఠశాల ఉపాధ్యాయులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి

కొత్తగూడెం లీగల్, జనవరి 24 - (ప్రభాతవార్త):




బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. బాలికల ప్రాథమిక హక్కులైన పౌష్టికాహారం, విద్య లాంటివి సరిగా అందేలా చూడాలని, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా బాలికలు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణిస్తారని అన్నారు. కాలం చాలా విలువైందని, విద్యార్థినులు పట్టుదల, సమయస్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలు అదిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నిరంజన్‌రావు, పాఠశాల ప్రిన్సిపాలన స్వర్ణలత పాల్గొన్నారు.

## రైతుల క్షేత్ర ప్రదర్శన

చంద్రుగొండ, జనవరి 24 - (ప్రభాతవార్త):



మండల పరిధిలోని స్పెయిన్ అగ్రిటెక్ పుష్ప రైతుల క్షేత్రప్రదర్శనను నిర్వహించారు. జయరాం ట్రేడర్స్ ప్రొప్రైటర్, డిస్ట్రిబ్యూటర్ వాసుల ఆధ్వర్యంలో రైతు వజ్రాల లక్ష్మారెడ్డి ఒకటిన్నర ఎకరాల్లో సాగు చేశారు. 30 నుంచి 35 క్వింటాళ్ల దిగుబడి రావచ్చని రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. రైతులు350 నుంచి 400 మంది పాల్గొన్నారు. స్పెయిన్ అగ్రిటెక్ కంపెనీ ప్రతినిధులు లక్ష్మణరావు, గోపి తదితరులు పాల్గొన్నారు.



## డైరెక్టర్ (పా)ను అభినందించిన అధికారులు

కొత్తగూడెం, జనవరి 24 - (ప్రభాతవార్త):
సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్)గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎన్‌వీకే శ్రీనివాస్‌ను ఇటీవల యాజమాన్యం డైరెక్టర్ (పా)గా అదనపు బాధ్యతలు కల్పించింది. ఈ నేపథ్యంలో బుధవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. దీంతో పర్సనల్, సెక్యూరిటీ, హెచ్ఆర్‌డీ, సూపర్‌బజార్ అధికారులు, కార్మిక సంఘాల నాయకులు ఆయనను కలిసి పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎంలు బసవయ్య, బీహెచ్ వెంకటేశ్వర్లు, కవితా నాయుడు పాల్గన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధనకై ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

కొత్తగూడెం, జనవరి 24 - (ప్రభాతవార్త):



వచ్చేనెల 5,6 తేదీల్లో ఎస్సీ వర్గీకరణ సాధనకై ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు అన్నారు. కమిటీలతో కాలయాపన చేయవద్దని, బీజేపీ ప్రభుత్వానికి హెచ్చరించారు. సుప్రీంకోర్టులో ఎస్సీ వరినగరణ తీర్పుపై ఏడుగురు ధర్మాసన కమిటీని ఏర్పాటుకు బీజేపీ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధనకై మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు పిడమర్తి రవి నాయకత్వంలో వచ్చేనెలలో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో కాసిమల్ల రమేష్, గజ్జి శ్రీనివాస్, బాలస్వామి, మోజెస్, సామంతుల నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సంఘాల సమావేశం

కొత్తగూడెం, జనవరి 24 - (ప్రభాతవార్త):



జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరం లో ఏడు జిల్లాస్థాయి సంఘాల సమావేశాన్ని జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. వెనుక బడిన తరగతుల వారికి అందించే సబ్సీడీలను లబ్దిదారులకు అందే విధంగా చూడాలని, జిల్లా ఉత్ప్రేరకాల పథకం, దళితబంధు పథకం, తెలంగాణకు హరితహారం పథకాలు అమలు చేసేందుకు గాను గ్రామీణ క్రీడా ప్రాంగణం నిర్వహణ చూడాలని కోరారు. రాబోవునది వేసవి కాలం కావున ప్రజలకు మంచినీటికి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో రాబోవు విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, జూలూరుపాడు జెడ్పీటీసీ భూక్యా కళావతి, జెడ్పీ సీఈవో విద్యాలత, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారులకు అంబేద్కర్ యూత్ సన్మానం

పినపాక, జనవరి 24, (ప్రభాతవార్త)
మండల పరిధిలోని దుగినేపల్లి గ్రామ పంచాయతీ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏడూళ్ల బయ్యారం పోలీసు అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దుగినేపల్లి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పంతగాని సంపత్ ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, ఏడూళ్ల బయ్యారం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన టి.వెంకటప్పయ్యను బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు బోడ లవకుమార్, కార్యదర్శి బోడ ముత్తేశ్వర్ రావు, అంబేద్కర్ యూత్ సభ్యులు పంతగాని స్మార్ట్, కావుల ప్రేమ్ కుమార్, సిద్ది సాయిచరణ్, సాధనపల్లి అఖిల్, రాహుల్, దాసరి నర్సింహామూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జోడో యాత్రను అడ్డుకోవడం అప్రజాస్వామికం

### కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసనలో

### కాంగ్రెస్ మండలాధ్యక్షులు రామనాథం

పినపాక, జనవరి 24, (ప్రభాతవార్త)



రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రకు ప్రజల నుంచి స్పందన తట్టుకోలేని బిజెపి నాయకులు రాహుల్ యాత్రను అడ్డు కోవాలని ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ మండలాధ్యక్షులు రామనాథం మండిపడ్డారు. మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. పార్టీ మండలాధ్యక్షులు రామనాథం మాట్లాడుతూ అస్సాంలో సోనిత్‌పూర్ జిల్లాలోని రాహుల్ గాంధీ జోడో యాత్రను బిజెపి నాయకులు అడ్డుకున్న తీరు అప్రజాస్వామికం అన్నారు. రాహుల్ గాంధీపై భౌతిక దాడికి ప్రయత్నించడం దారుణమన్నారు. ప్రజాస్వామ్యమా, లేక రాచరికమా అని ప్రశ్నించారు. రాజ్యాంగ బద్ధంగా ఇచ్చిన హక్కులతో యాత్ర చేస్తున్న రాహుల్ గాంధీపై దాడులు చేయాలని చూడడం హేయమైన చర్యని, బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాహుల్ గాంధీపై దాడికి యత్నించిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డి వెంకటరెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, కొంబత్తిని శ్రీను, కస్తూరి లింగయ్య, కొండేరు పుల్లయ్య, గుట్టయ్య, జాడి శ్రీరాములు, పడిగా బద్రి, బడే కృష్ణ, కొమరం వెంకటేశ్వర్లు, సర్పంచులు కొర్స కృష్ణం రాజు, గొగ్గెల నాగేశ్వరరావు గొంది రాధ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్ ఇన్స్పెక్టర్‌ను కలిసిన సర్పంచులు

### సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి

### ఎస్ఐ వెంకటప్పయ్య

పినపాక, జనవరి 24, (ప్రభాతవార్త)



ఇ.బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటప్పయ్యను మండల పరిధిలోని సర్పంచులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇ.బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వెంకటప్పయ్యకు పూలమొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల రక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా గ్రామాల్లో ప్రజల మధ్య ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి పోలీసు వారికి సహకరిస్తూ స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొగ్గెల నాగేశ్వరరావు, తోలెం కళ్యాణి, పోతునూరి శివశంకర్, కొర్స కృష్ణం రాజు, నూపా నాగభూషణం, సోంబోయిన సుధాకర్ పాల్గొన్నారు.

# ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే పర్యటనను జయప్రదం చేయాలి : కొత్వాల

*పాల్వంచ అర్బన్, జనవరి 24 - ప్రభాతవార్త:* అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గురువారం హైదరాబాద్ వస్తున్న సందర్భంగా జరగనున్న పోలిగ్ బూత్ స్థాయి సమావేశంలో కార్యకర్తలందరూ పాలొనగని విజయవంతం చేయాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాల్వంచలోని మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచర శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు గత అసెంబ్లీ ఎన్నికల్లో క్రియాశీలంగా పనిచేసి



పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలు హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, జాలె జానకీరెడ్డి, నూకల రంగారావు, బద్ది కిషోర్, అయితా గంగాధర్, బాలినేని నాగేశ్వరరావు, బత్తుల వెంకటేశ్వరరావు, భట్టు మురళి, బాదార్ల జోషి, చాంద్‌పాషా, సూర్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## నృత్యాంజలి పోటీల్లో పాల్వంచ చిన్నారుల ప్రతిభ

*పాల్వంచ, జనవరి 24 - ప్రభాతవార్త:*



హైదరాబాద్‌లో మొవ్వ గార్డెన్ ఏఎస్ నగర్‌లో నృత్యాంజలి సీజన్ వన్ సంస్థ అధినేత జయరామన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో జిల్లాలోని పాల్వంచ జై సంతోషిమాత నాట్య బృంద నిలయం అధినేత వరలక్ష్మీ ఆధ్వర్యంలో 14 మంది చిన్నారులు పాల్గొన్నారు. నాట్య కళాకారిణి చిన్నారులను తీసుకొని వెళ్లారు. ఈ పోటీల్లో భరతనాట్యం, కూచిపూడి, క్లాసికల్ డాన్స్, ఫార్మేట్ వంటి విభాగాల్లో పాల్గొని తమ ప్రతిభ కనపర్చారు.

## నేడు కోలిండియా సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ బోర్డాఫ్ ట్రస్ట్ సమావేశం

*కొత్తగూడెం, జనవరి 24 - ప్రభాతవార్త:*



కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీం - నాన్ ఎగ్జిక్యూటీవ్ (సీపీఆర్ఎంఎస్ - ఎన్ఈ) సమావేశం కోల్‌కత్తాలో గురువారం జరగనుందని ఏబీకేఎంఎస్, సీపీఆర్ఎంఎస్ మెంబర్ పి.మాధవ్ నాయక్ తెలిపారు. ఈ సమావేశానికి బీఎంఎస్ తరపున ఆయన పాల్గొననున్నారు. బొగ్గుగని కార్మికులు పదవీ విరమణ తర్వాత వైద్య సౌకర్యానికి సంబంధించినటువంటి అనేక ఇబ్బందులను, స్కీం ఉన్న లోటు పాట్లను బోర్డాఫ్ ట్రస్ట్ మీటింగ్‌లో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పదవీ విరమణ జరిగిన కార్మికుల వైద్య సౌకర్యాలు సూపర్ స్పెషాలిటీలో వైద్యానికి సంబంధించిన అనేక ఇబ్బందులు, వైద్యం తీసుకున్న తర్వాత ఆ బిల్స్ చెల్లించడంలో జరుగుతున్న జాప్యం గురించి ప్రస్తావించి తగిన నిర్ణయం తీసుకునే విధంగా కృషి చేస్తామని అన్నారు.

## చేతన ఫౌండేషన్ స్వయం ఉపాధికై దివ్యాంగురాలికి చేయూత అందించడం అభినందనీయం

*కొత్తగూడెం, జనవరి 24 - ప్రభాతవార్త:*



చేతన ఫౌండేషన్ స్వయం ఉపాధికై దివ్యాంగురాలికి చేయూత అందించడం అభినందనీయమని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. దుర్గన్‌బస్తీకి చెందిన నిరుపేద దివ్యాంగురాలు స్వరూపకు చేతన ఫౌండేషన్ సభ్యులు శ్వేత సిద్దనహళ్లి ఆర్థిక సహాయంతో స్వయం ఉపాధితో ముందుకు సాగేందుకు సుమారు రూ.15 వేలతో కిరాణా దుకాణాన్ని బుధవారం ఆయన కౌన్సిలర్ ఆమనితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీజేఏసీ చైర్మన్ గుండపనేని సతీష్, కాటి నాగేశ్వరరావు, మేడి ప్రవీణ్‌కుమార్, చాంద్‌పాషా, శైలజ, రమేష్, సాయిబాబా, సురేష్, సున్నం కరు.ణాకర్, శ్రీను పాల్గొన్నారు.

## కర్పూరి ఠాగూర్‌కు భారతరత్న ప్రకటన పట్ల హర్షం

*కొత్తగూడెం, జనవరి 24 - ప్రభాతవార్త:*



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు బీహార్ మాజీ ముఖ్యమంత్రి దివంగత కర్పూరి ఠాగూర్ శత జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం పట్ల బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణన హర్షం వ్యక్తం చేశారు. నేడు ఆయన శతజయంతి వేడుకలను బీజేపీ జిల్లా కార్యాలయంలో న్విహించారు. ఈ కార్యక్రమంలో కురిమెళ్ల దుర్గయ్య, వెంకటయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నుంచి కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్స్‌కు అనుమతి తీసుకోవాలి

*కొత్తగూడెం, జనవరి 24 - ప్రభాతవార్త:*



నిరుపేద ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థినులు సింగరేణి మహిళా కాలేజీలో చదువుతున్నారని, ప్రతీనెలా మ ఎస్ ఛార్జీలు కట్టలేక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం నుంచి కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్స్‌కి అనుమతులు తీసుకోవాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ కోరారు. ఈ మేరకు సీఎండీ బలరాంను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ విషయంపై దృష్టి సారించి ప్రభుత్వం నుంచి కాలేజీ అటాచ్డ్ హాస్టల్ అనుమతులు తీసుకుంటానని చెప్పడంతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గావ్‌చలో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్**

*కొత్తగూడెం, జనవరి 24 - ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో అభియాన్ జిల్లా కన్వీనర్ చిలుకూరి రమేష్ అధ్యక్షతన జరిగిన గావ్ చలో అభియాన్ వర్క్‌షాప్ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... జిల్లాలోని అన్ని మండలాల్లో ఉన్న అన్ని పంచాయతీల్లో ఫిబ్రవరి 5 నుంచి 8వ తేదీ వరకు రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జరగనున్న గావ్‌చలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల వెంకటరెడినడ, సీతారామరాజు, చింతలచెర్వు శ్రీనివాసరావు, తిమ్మిరి నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలికల దినోత్సవ వేడుకలు

*ములకలపల్లి, జనవరి 24 ప్రభాతవార్త :* మండల కేంద్రమైన ములకలపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సీడీపీవో జ్యోతి హాజరై విద్యార్థినులనుద్దేశించి మాట్లాడారు. బాలికలు తమ హక్కులు, ఇతర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, బాలికలు అన్నిరంగాల్లో ముందుండాలని, అనుకున్న లక్ష్యాలను సాధించేలా కృషిచేయాలన్నారు. 18 ఏళ్ల తరువాత ఆడపిల్ల పెళ్లి చేసుకోవాలని సూచించారు. అనంతరం బాలికలందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవోతో పాటు సూపర్‌వైజర్ సామ్రాజ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కాట్ 2వ లెవల్‌లో పాల్వంచ శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

*పాల్వంచ, జనవరి 24 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు కాట్ (నాలెడ్జ్ అసెస్‌మెంట్ టెస్టు) 2వ లెవల్ రిజల్ట్‌లో విజయఢంకా మోగించారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను జరిగిన కాట్ 2వ లెవల్‌లో 60 మంది విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనపర్చారు. ఇందులో నలుగురు విద్యార్థులు నగదు బహుమతులు, 56 మంది విద్యార్థులు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు సాధించారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాలన ఇస్మాయిల్, హైస్కూల్ కో ఆరినడనేటర్ వెంకట్, డీన్ నాగేశ్వరరావు, ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, పీపీటీ ఇంచార్జి శిరీష పాల్గొన్నారు.

## అమ్మవారికి వెండి శఠారి వస్తువులు బహుకరణ

*పాల్వంచ అర్బన్, జనవరి 24 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండలం కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మగుడిలో బుధవారం అమ్మవారికి న్యూ పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీకి చెందిన అమ్మవారి భక్తులైన కిలారు బాలమ్మ సుమారు రూ.43 వేలు విలువ చేసే 515 గ్రాముల వెండి శఠారి తీర్థపు గిన్నె ప్లేటు బహుకరించారు. వారికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి రజనీకుమారి, అర్చకులు పాల్గొన్నారు. గురువారం అమ్మవారి ఆలయంలో ఛండీహోమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



# సింగరేణి ఉత్తమ అధికారులు, సింగరేణీయన్‌ల ఎంపిక

కొత్తగూడెం, జనవరి 24 – ప్రభాతవార్త:

గణతంత్ర దినోత్సవ ప్రధాన వేడుకల సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా ఎంపికైన ఉత్తమ అధికారులు, ఉత్తమ సింగరేణీయన్‌ల జాబితాను జీఎం పర్సనల్ బసవయ్య ప్రకటించారు. 11 ఏరియాల నుంచి 13 మంది ఉతనతమ అధికారులుగా, 13 మంది ఉత్తమ సింగరే ణియన్‌లుగా ఎంపిక చేశారు. క్రమం తప్పకుండా విధులకు హాజరవుతూ బాధ్యతాయుతంగా నడుచుకుంటూ ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా, రక్షణ, రక్షణ చర్యలు పాటిస్తూ, అత్యధిక ఉత్పత్తి సాధించేందుకు కృషి చేసినందుకు గాను ఈ నెల 13 మందిని ఉత్తమ అధికారులుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఉత్తమ సింగరేణి అధికారులుగా జీఎం పర్సనల్



బసవయ్య, డీవైఎస్ఈ శ్రీనివాస్, ఈఈ బోడా నాగేశ్వరరావు, ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, కాలరీ మేనేజర్ అనీల్ గబలే, అడిషనల్ మేనేజర్ రమేష్, డీజీఎం నాగేశ్వరరావు, ఎస్‌వోఎం జనార్ధన్, డీజీఎం వెంకటరామిరెడ్డి, డీజీఎం తిరుమలరావు, ఏజీఎం నాగరాజు, డీవైఎస్ ఎస్‌వో సంపత్, ఏజీఎం సత్యనారాయణ ప్రసాద్, ఉత్తమ సింగరేణియన్‌లుగా కవితి రమేష్ సర్వేయర్, ప్రకాష్‌లాల్ శర్మ ఈపీ ఆపరేటర్, అప్పాల లక్ష్మీనారాయణ హెడ్ ఓవర్ మెన్, రాజా ఆలీ ఈపీ ఆపరేటర్, భగవాన్‌రెడ్డి ఎస్‌డీఎల్ ఆపరేటర్, గొల్ల కృష్ణ ఈపీ ఆపరేటర్, కుమ్మరి జెస్సిరాజ్ జనరల్ మజ్దూర్, మధుకర్ కోల్ కట్టర్, సుందర్ రాజన్ కన్వేయర్ ఆపరేటర్, యదుభూషణ్ కుమార్‌సింగ్ ఈపీ ఆపరేటర్, కోలాహలం నరసింహరాజు, ఫోర్‌మెన్, దూత రాయమల్లు జూనియర్ అసిస్టెంట్‌లను ఎంపిక చేశారు.

# యువతలో క్రీడానైపుణ్యం వెలికి తీయడమే టోర్నమెంట్ లక్ష్యం

**-ఏజెన్సీ యువత క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలి**

**-పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఏజెన్సీలోని యువతలో దాగి ఉన్న క్రీడానైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ వాలీబాల్ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశ్యమని క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని యువత క్రీడలతో పాటు చదువుల్లో కూడా రాణించాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ అన్నారు. దుమ్ముగూడెం పోలీసు శాఖ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం పీహెచ్‌సీ పక్కన ఉన్న క్రీడామైదానంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు ముగింపు కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫైనల్‌కు చేరిన కొత్తమారేడుబాక, అంజిపాక ఇరుజట్లు పాల్గొన్న ఫైనల్ వాలీబాల్ మ్యాచ్‌ను ఆయన తిలకించారు. అనంతరం క్రీడామైదానం వద్ద ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్‌రాజ్



మాట్లాడుతూ .. పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో సుమారు 50 జట్లు పాల్గొనడం సంతోషించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధికి పోలీసు శాఖ అండగా ఉంటుందని, యువత చెడు మార్గాలకు వెళ్లకుండా సన్మార్గంలో పయనించించాలని క్రీడలతో పాటు విద్యలో రాణించి తన తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, క్రీడల్లో నైపుణ్యం పెంచుకుని జాతీయ స్థాయి వరకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఏజెన్సీలోని యువత క్రీడల్లో నైపుణ్యం పెంపొందించే వరకు సుమారు రూ. 2కోట్ల నిధులతో ములకపాడు గ్రామం వద్ద క్రీడామైదానం నిర్మాణం జరుగుతుందని, త్వరలో నిర్మాణం పూర్తి అయ్యి క్రీడాకారులకు అందుబాటులోకి వస్తుందని, ఇటువంటి స్పోర్ట్స్ కాంప్లెక్స్ జిల్లా హెడ్ క్వార్టర్‌లో కూడా లేదని, ఏజెన్సీ యువత దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. దుమ్ముగూడెం మండలంలో ఎటువంటి అసాంఘిక సంఘటనలు జరిగినా పోలీసులకు సమాచారం అందించాలని, యువత గంజాయికి, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన యువతకు సూచించారు. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా జరుగుతున్న వాలీబాల్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి సాధించిన కొత్త మారేడుబాక, రెండవ బహుమతి గెలుచుకున్న అంజిపాక, మూడవ బహుమతి గెలుచుకున్న చిన్ననల్లబెల్లి వాలీబాల్ టీంలకు ఎస్పీ రోహిత్‌రాజ్ చేతులమీదుగా ప్రోత్సాహక నగదు, షీల్డ్‌లను అందించారు. టోర్నమెంట్ విజయవంతం చేసినందుకు దుమ్ముగూడెం పోలీసు శాఖకు, క్రీడాకారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్‌ను వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్, పీ.సాయిమనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్ సింగ్, దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్, సీఐలు అశోక్, ముత్యం రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ రాజువర్మ, ఎస్సైలు గణేష్, కేశవరావు, టోర్నమెంట్ పోటీలను నడిపించిన పీఈటీలు, పీడీలు, పలువురు ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది, క్రీడా ప్రేక్షకులు తదితరులు పాల్గొన్నారు.



# దోస్త్-24 బ్రోచర్ ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 24 :

మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2024 దోస్త్ అడ్మిషన్ల కొరకు బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించాలని అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. నాణ్యమైన విద్యభోదన అందించే అంశాన్ని విద్యార్థులకు తెలిపే విధంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కళాశాలకు అవసరమైన సౌకర్యాల విషయంలో తనను ఎల్లపుడు సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్, దోస్త్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సల్లా రమేష్‌బాబు, డాక్టర్ మహ్మద్ ఖరీమ్, డాక్టర్ పి.భాస్కర్‌రావు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

**-మణుగూరు సీఐ ఏ.రమాకాంత్**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 24 :



మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ హెచ్చరించారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలో వాహన తనిఖీలు నిర్వహించి నెంబర్ ప్లేట్, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెంట్ ధరించని, మద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్న వారిని, వారి వాహనాలు స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ చేసే సమయంలో హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు. వాహనాలకు సంంధించి దృవీకరణ పత్రాలు, నెంబర్ ప్లేట్ ఖచ్చితంగా ఉండాలని అన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేసినా, హెల్మెంట్ ధరించకపోయినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. 0

# ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తప్పనిసరి

**-భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



రహదారిపై ప్రయాణించేటప్పుడు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ ఆదేశాల మేరకు భద్రాచలం ఏఎస్పీ పంకజ్ ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలం బ్రిడ్జి సెంటర్‌లో వాహనదారులకు రోడ్డు భద్రతపై ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ అవగాహన సదస్సు నిర్వహించారు. వాహనదారులు పాటించాల్సిన నియమాలు, వెంట ఉంచుకోవాల్సిన పత్రాలపై అవగాహన కల్పించారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేలా ఆటోలను నడపాలని సూచించారు. నిర్లక్ష్యమే ప్రమాదానికి దారి తీస్తుందన్నారు. ప్రమాదం జరగకముందే అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రైవర్‌ల నిద్ర వచ్చినప్పుడు వాహనానికి ఎరికి ఇబ్బంది లేకుండా నిలుపుదల చేసి, తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. రహదారి భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తఉ, నియమాలపై ఆయన అవగాహన కల్పించారు. బైక్ నడుపుతున్న వారు తప్పనిసరిగా హెల్మెట్, కారు డ్రైవర్‌లు సీటు బెల్ట్ ధరించాలని, మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపకూడదని తెలిపారు. ట్రిపుల్ డ్రైవింగ్ చేయవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నియమాలపై ఎంవీఐ అవగాహన

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

35వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా భద్రాచలం ఆటోస్టాండ్ నందు భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ తోట తిరుపతి ఆధ్వర్యంలో మ్యాజిక్ ఆటో డ్రైవర్‌లకు రోడ్డు భద్రత నియమాలు పాటించాల్సిన నిబంధనల గురించి వివరించారు. ఆటో నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. ఆటో డ్రైవర్‌లు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ పొందిన వారు మాత్రమే ఆటో నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, భాస్కర్ పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని బుధవారం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ బుధవారం సందర్శించారు. ముందుగా టీ హబ్ రక్త పరీక్ష లేబరేటరీ శాంక్షన్ అయినందున ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడ ఏర్పాటు చేయాలని కొన్ని రూంలను పరిశీలించి పాత లేబరేటరీ పక్కన ఉన్న రూమంలను పరిశీలించి ఇక్కడ ఏర్పాటు చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణను ఆదేశించారు. అనంతరం కంటి ఆపరేషన్ చేయించుకున్న భరత్‌కుమార్‌ను డా.సంతోష్ ఆధ్వర్యంలో పరిశీలించారు. పీవో వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.శిరీష, జిల్లా ఉపవైద్యాధికారి డా.రాజ్‌కుమార్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నెలాఖరు లోగా సీఎంఆర్ రైస్ అందజేయాలి





## అదనపు కలెక్టర్ మధుసూదన్

**ఖమ్మం,జనవరి 24, ప్రభాతవార్త :** నెలాఖరులోగా సీఎంఆర్ రైస్ అందజేయాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం, నేలకొండపల్లి మండలం రాయగూడెం, ముదిగొండ మండలం, అమ్మపేట, కొణిజర్లలో పర్యటించి రైస్ మిల్లులు తనిఖీ చేశారు. ఈ పర్యటనలో మంగళగూడెంలోని శ్రీ సత్యనారాయణ రైస్ మిల్, రాయగూడెంలోని లోక్ష్మివెంకటేశ్వర రైస్ మిల్, అమ్మపేటలోని శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్, కొణిజర్లలోని మారుతి రైస్ మిల్లులోని అదనపు కలెక్టర్ తనిఖీ చేసి రైస్ మిల్లులకు కేటాయించిన సీఎంఆర్ రైస్, ఇప్పటికీ ఎంత అందించింది...? మిగులు అందించడానికి చేపట్టిన కార్యాచరణను రైస్ మిల్లర్లను అడిగి తెలుసుకున్నారు. సీఎంఆర్ రైస్ అందించడానికి ఈ నెల 31 చివరి తేదీ అని, గడువు పొడిగింపు ఉండదని ఆయన తెలిపారు. గడువు లోగా సీఎంఆర్ రైస్ అందించడానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. కేటాయించిన లక్ష్యం మేరకు అందించిన మిల్లులపై చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం అదనపు కలెక్టర్ చింతకాని మండల కేంద్రం తహశీల్దార్ కార్యాలయ సమీపంలోని రేషన్‌షాప్ ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి , రికార్డు ప్రకారం నిల్వలు ఉన్నది పరిశీలించారు. ఇకవైపి అప్‌డేట్ ఎంత వరకు చేపట్టింది...? అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## రాష్ట్ర స్థాయి ట్రైనింగ్‌లో బాలు చారిటబుల్ ట్రస్ట్

### బాలు సేవలను కొనియాడిన ప్రతినిధులు

**ఖమ్మం,జనవరి 24, ప్రభాతవార్త :** నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్, హెరిటేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22,23వ తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో ఖమ్మంకు చెందిన బాలు చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు సేవలను



ఈ సదస్సులో ప్రత్యేకంగా రాష్ట్ర స్థాయి ప్రతినిధులు కొనియాడారు. ఖమ్మం నగరంలో బాలు చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న పలు సేవా కార్యక్రమాల గురించి ట్రస్టు చైర్మన్ చేరుకుపల్లి బాలును హైద్రాబాద్ యూసుఫ్‌గూడలో ఉన్న వారిటేజ్ ఫౌండేషన్ వారు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వృద్దులు, ఆనాధలు, వికలాంగులు పడే సమస్యలపైన జరిగిన 2రోజుల రాష్ట్ర స్థాయి ట్రైనింగ్‌లో బాలు పాల్గొన్నారు. ఈ ట్రైనింగ్‌లో తాను చేస్తున్న సేవా కార్యక్రమాలకు గాను ఫౌండేషన్ వారు అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ.... వర్క్‌షాపు శిక్షణ ఎంతో అవగాహన కల్పించిందన్నారు. తాను చేస్తున్న సామాజిక సేవకు ట్రైనింగ్ ప్రోగ్రాం వారు ఆహ్వానించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



## రామచంద్రయ్యకు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ గౌడ సంఘ నాయకులు, అయిన దేవులపల్లి రామచంద్రయ్య(75) ఆకస్మికంగా మరణించడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి కాంగ్రెస్ జెండా కప్పి, పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఘనమైన నివాళులు అర్పించి వారి కుటుంబానికి సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో గౌడ సంఘంలో చురుకైన పాత్ర పోషించి ప్రకాష్ నగర్‌లో అప్పటి రోజులలో సీపీఎం పార్టీకి ఎదు రెడ్డి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా సంతాపం తెలిపిన వారిలో సముద్రాల శ్రీనివాస్, కలిమెల భద్రం, గుండ గాని వాసు, దొంతగాని రామారావు గౌడ్, వడ్డెబోయిన శ్రీనివాస్, వడ్డెబోయిన శంకర్, కాంగ్రెస్ పార్టీ 25వ డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో ధార్మిక కార్యక్రమాలకు రిజిస్ట్రేషన్ అవసరం లేదు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ తిరుపతి వారి ఆధ్వర్యంలో ధర్మప్రచార భాగంలో వివిధ దేవాలయాల నందు ధార్మిక ఉపన్యాసాలు, భజనలు, ధార్మిక ఆత్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే ఎటువంటి రిజిస్ట్రేషన్ అవసరం లేదని, అందుకు సంబంధించిన వివరాలను ఖమ్మం, కొత్తగూడెం ఉభయ జిల్లాల హిందూ ధర్మ ప్రచార పరిషత్ కో.ఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డికి కార్యక్రమాల వివరాలను సమర్పించాలని లక్ష్మీనగరం గ్రామాలకు చెందిన టీటీడీ హెచ్‌డీపీపీ ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల రోజుల ముందు కార్యక్రమాల వివరాలను జిల్లా కో.ఆర్డినేటర్‌కు తెలియజేయాలని ఆయన సూచించారు.

## 27లోపు పెండింగ్ సీఎంఆర్ రైస్ దిగుమతి చేయాలి



### పౌర సరఫరాల శాఖాధికారులు, రైస్ మిల్లర్లకు అదనపు కలెక్టర్ ఆదేశాలు

**ఖమ్మం, జనవరి 24, ప్రభాతవార్త :** ఈ నెల 27లోపు పెండింగ్ సీఎంఆర్ రైస్ దిగుమతి చేయాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ పౌరసరఫరాల శాఖ అదికారులు, రైస్ మిల్లర్లను బుధవారం ఆదేశించారు. నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సీఎంఆర్ రైస్ మిల్లుల వారీగా పెండింగ్ వివరాలపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇంకనూ ప్రభుత్వానికి సరఫరా చేయవల్సిన పెండింగ్ సీఎంఆర్ బియ్యం నిల్వలను త్వరితగతిన భారత ఆహార సంస్థకు దిగుమతి చేయాలన్నారు. నిర్దేశిత సమయంలో పంపిణీ చేయని మిల్లులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్లర్స్ సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## ఆర్టీసీ భద్రాచలం బస్టాండ్‌లో డ్రైవర్స్ డే వేడుకలు



**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:** ప్రయాణ రంగంలో ఆర్టీసీ డ్రైవర్ పాత్ర చాలా ప్రముఖ మైనదని, ఎన్నో వత్తుడులను తట్టుకొంటూ, మరెన్నో ఒడుదుడుకులను భరిస్తూ, వందలాది ప్రయాణీకులకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుతూ, అహర్నిశలు పాటు పడుతారని, వారి సేవలను గుర్తించి తెలంగాణ ఆర్టీసీ భద్రాచలం బస్టాండ్ ప్రాంగణంలో ఘనంగా డ్రైవర్స్ డే ఉత్సవం నిర్వహించారు. ఈ సభకు భద్రాచలం డిపో మేనేజర్ వీ.రామారావు మాట్లాడుతూ.. డ్రైవర్‌లు ఎంతో చాకచక్యంగా విధులు నిర్వహిస్తూ, ప్రయాణీకులను క్షేమంగా వారి, వారి గమ్యస్థాలకు చేర్చుతున్నారన్నారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన పోలీస్ సిఐ నాగరాజు మాట్లాడుతూ.. ప్రస్తుత ట్రాఫిక్ పరిస్థితిలలో జాగ్రత్తలు పాటిస్తూ, ఎంతో నైపుణ్యంతో డ్రైవింగ్ చేయాలని, అలా విధులు నిర్వహిస్తున్న డ్రైవర్‌లందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ డ్రైవర్‌లు, కండక్టర్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ గౌతమి, ఏఎంఎప్ వెంకటేశ్వర్లు, ఎస్ఎం అల్లం నాగేశ్వరరావు, కంట్రోలర్ తాతోలు దుర్గాచారి, ఆర్టీసీ ఉద్యోగులు, ప్రయాణీకులు అధిక సంఖ్యలో పాల్గొని డ్రైవర్స్ డే వేడుకను విజయవంతం చేశారు.

## మార్కెట్‌ను సందర్శించిన మున్సిపల్ కమిషనర్,జేసీ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం మున్సిపల్ కమిషనర్, జెసి బుధవారం వెజ్ నాన్ వెజ్ మార్కెట్‌ని సందర్శించారు. అక్కడ ఉన్నటువంటి సమస్యలని రైతులని అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎవరు రోడ్డుపైన అమ్మవద్దని, అందరూ మార్కెట్‌లోనే అమ్మాలని చెప్పడం జరిగిందని, రోడ్డు మీద అమ్మే వాళ్లందరిని తీసేయించాలని అధికారులను ఆదేశించారు.




# డిపెండెంట్ ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలి

**-మణుగూరు ఏరియా సీఐటీయూ**

**బ్రాంచి కార్యదర్శి వెంకటరత్నం**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 24 :*




సింగరేణి సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి వి.వెంకటరత్నం అన్నారు. ఆయన బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం మెడికల్, డెత్ కేసు విషయంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. దీని వల్ల కార్మికుల కుటుంబాలు వేతనాలు లేక వారసులకు ఉద్యోగాలు రాక అవస్థలు పడుతున్నారన్నారు. సింగరేణి సీఅండ్ఎండీ ఈ అంశంపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టీవీఎంవీ ప్రసాద్, లక్ష్మణరావు, రాంమూర్తి, ఈశ్వర్‌రావు, ప్రభాకర్‌రావు, భిక్షపతి, బుచ్చిరెడ్డి, సుమన్, శ్రీను, శ్రీకాంత్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు నెలకు రూ.4500 సబ్సిడీ ఇవ్వాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 24 :*



ఆటో డ్రైవర్లకు నెలకు రూ.4500 సబ్సిడీ ఇవ్వాలని, రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు, ఉప్పుతల నర్సింహారావులు అన్నారు. మణుగూరు పట్టణంలో సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అనేక సమస్యలతో ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ నెల 25న సామూహిక ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, కృష్ణారావు, విష్ణు, సాయికుమార్, జాహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్లకు ఘన సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 24 :*



మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో డ్రైవర్స్ డే సందర్భంగా పలువురు డ్రైవర్లను బుధవారం ఘనంగా సన్మానించారు. అనంతరం మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ మాట్లాడుతూ డ్రైవర్లు ఏకాగ్రతను కోల్పోవద్దన్నారు. ఎంతో కష్టతరమైన డ్రైవర్ పని అన్నారు. ప్రయాణికులందర్ని రాత్రి వేళలో నిద్రిస్తున్న సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్, పీవీ రెడ్డి, లూర్థయ్య, బి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యను పరిష్కరిస్తా

**-దివ్యాంగుడికి ఎమ్మెల్యే పాయం భరోసా**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 24 :*

తన సమస్యను విన్నవించుకునేందుకు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగుడు రావడంతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వయంగా అతని వద్దకు వెళ్లి సమస్యను ఓపికగా విని సమస్య పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముమ్మరంగా వాహన తనిఖీలు

*అశ్వాపురం,జనవరి23,ప్రభాతవార్త.*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్‌రాజు ఆదేశాలమేరకు బుధవారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో సీఐ రవీందర్ నేతృత్వంలో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు పోలీసులు చలాన్లు విధిస్తున్నారని కొంతమంది ద్విచక్రవాహనదారులు కావాలనే నెంబర్ ప్లేట్లు తొలగిస్తున్నారని పెండింగ్ చలాన్లు చెల్లించకుండా హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్నవారికి అవగాహన కల్పిస్తూ అప్పటికప్పుడు పెండింగ్ చలాన్లు కట్టిస్తున్నట్లు తెలిపారు.వాహనాలకు రిజిస్ట్రేషన్ పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ సర్టిఫికెట్లు లేకుండా ప్రయాణిస్తే జరిమానాలు విధిస్తామని తెలిపారు. తనిఖీల్లో ఎస్సై సురేష్ తిరుపతిరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు హైదరాబాద్‌లో జరిగే కాంగ్రెస్ బూత్‌లెవల్ మీటింగ్‌కు తరలిరండి

*అశ్వాపురం,జనవరి23,ప్రభాతవార్త.*



నేడు (గురువారం)హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ బూత్‌లెవల్ సమావేశానికి బూత్‌లెవల్ ఏజెంట్లు అధికసంఖ్యలో హాజరు కావాలని పొంగులేటి శీనన్న సైన్యం మండల కన్వీనర్ ముత్తినేని శ్రీనివాసరావు కోరారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున ఖర్గే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇతర మంత్రులు ఎమ్మెల్యేలు హాజరవుతారని తెలిపారు

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆర్థికసాయం

*అశ్వాపురం,జనవరి23,ప్రభాతవార్త.*



రామచంద్రాపురం పంచాయతీలోని సత్యనారాయణపురంలో ఇటీవల మృతిచెందిన ఈలపుల యశోద కుటుంబ సభ్యులను బుధవారం రామచంద్రాపురం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఐదువేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. రామచంద్రాపురం సర్పంచ్ కాకా అశోక్ మాజీ సర్పంచ్ ఏనుగుల కృష్ణారెడ్డి కాంగ్రెస్ నాయకులు బూరెడ్డి వెంకటరెడ్డి చుంచు ఏకాంబరం మాసిరెడ్డి వెంకటరెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల పదవీకాలం పెంచాలి

**వినతి పత్రం అందజేసిన సర్పంచులు**

*పినపాక, జనవరి 24, ప్రభాతవార్త*



పంచాయతీ పాలకవర్గ పదవీ కాలపరిమితి జనవరితో ముగియనున్న నేపథ్యంలో సర్పంచుల పదవీకాలాన్ని పెంచాలని సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంపీఓ వెంకటేశ్వరరావుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం సర్పంచుల సంఘం నాయకులు గొగ్గాల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఏడాదిన్నర నుంచి ఎస్ఎఫ్‌సి నిధులను గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు జమ చేయడం లేదని అన్నారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. సర్పంచుల పంచాయతీలో చేసిన పనులకు నిధులు రాక అప్పుల పాలయ్యారని, కొంతమంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారని వాపోయారు. ప్రభుత్వం సర్పంచుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా తాను చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ నిధులు వచ్చే వరకు పదవీ కాలం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తోలెం కళ్యాణి, కొర్స కృష్ణంరాజు, సోంబోయిన సుధాకర్, నాలి మహేష్, నూప నాగభూషణం, గొగ్గాల నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

**ఎస్ఐ వెంకటప్పయ్య**

*పినపాక, జనవరి 24, ప్రభాతవార్త*

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే ప్రయాణం చేయాలని ఇ.బయ్యారం ఎస్ఐ వెంకటప్పయ్య సూచించారు. ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో సిబ్బందితో కలిసి ఆయన బుధవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల ధ్రువపత్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపినట్లయితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహన ప్రమాదాల నివారణకు సీట్‌బెల్ట్, హెల్మెట్లు ఖచ్చితంగా ధరించాలన్నారు. వాహనాల పత్రాలు సరిగ్గా లేని హెల్మెట్ ధరించని పలు వాహనదారులపై ఫైన్ వేశారు. స్థానిక పోలీసు, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



# బాలరాముని ప్రతిష్ట విజయోత్సవ వేడుకలు



**మహబూబాబాద్,జనవరి24,ప్రభాతవార్త**

హిందువుల ఆరాధ్యదైవం శ్రీరాచంద్రుల వారి రామ ప్రాణ ప్రతిష్ట పూర్తి అయి ములవిరాట్టు విగ్రహ ప్రతిష్ట విజయవంతంగా జరిగిన సందర్భంగా బుధవారం దళిత హిందు పరిషత్ ఆధ్వర్యంలో బాలరాముడి ప్రాణప్రతిష్ట విజయోత్సవ వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటి పరిధిలోని భక్తహనుమాన్, రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇందిరా కాలనీ, మూడుకోట్ల సెంటర్, మిల్లి కాలనీల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. గతంలో మహబూబాబాద్ పోలీస్ అధికారిగా విధులు నిర్వహించి ఈ ప్రాంత ప్రజల ప్రశంసలు అందుకొని ప్రస్తుతం హైద్రాబాద్ ఎస్పిగా పనిచేస్తున్న నాగరాజు జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఆయనకు డిహెచ్‌పి కార్యనిర్వహక్ గొర్రె చిట్టిబాబు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు ఇరుకుల్ల లక్ష్మి, ప్రధాన కార్యదర్శి సుగుణలు అయ్యోధరాముని మంగళ శాసనములు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మహబూబాబాద్ ప్రాంత ప్రజల ఆధరాభిమానాలు ఎప్పటికి మరువలేనని ఆ భగవంతుడు తనకు అవకాశం కల్పిస్తే మరెన్నో సేవలు అందిస్తానని అన్నారు. ఇంతకాలం పోలీస్ అధికారిగా సేవలందించి ప్రజల అభిమానాన్ని చురగొన్న ఎస్పి ప్రజాసేవలో ఉన్నత పదవులు అదిరోహించాలని డిహెచ్‌పి నిర్వహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శంతన్‌రామరాజు, అంబాల శివ, యాలాద్రి, దారమల్ల రాము, సాయికుమార్, శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్, మోహన్‌రావు పాల్గొన్నారు.

## జాతీయ బాలికల దినోత్సవ అవగాహన సదస్సు



**మహబూబాబాద్, జనవరి24,ప్రభాతవార్త**

ప్రపంచ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటి కేంద్రంలోని భరోసా, షీటీమ్స్ కేంద్రాలను జూనియర్ సివిల్ జడ్జి మౌనిక బుధవారం సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసి మహిళలు, చిన్నపిల్లలపై జరిగే లైంగిక వేదింపులలో బాధ్యులకు వైద్యపరమైన మానసిక, న్యాయపరమైన సహాయాన్ని ఏవిధంగా అందిస్తున్నారనే విసయాన్ని అడిగి తెలుసుకున్నారు. లైంగిక వేదింపుల నేరాలలో నేరం రుజువైతే శిక్షలు పడిన తర్వాత వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆర్ధికంగా నిలదొక్కుకునేందుకు అందించే నష్టపరిహారాన్ని పొందడంలో సహకరిస్తున్న విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భరోసా న్యాయ సహాయ న్యాయవాది సాహితి, సపోర్టు పర్సన్ జయశ్రీ, సఖి న్యాయవాది ఉషా, షీటీమ్ ఏఎస్సై రాజేశ్వరి, పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**మహబూబాబాద్‌రూరల్,జనవరి24,ప్రభాతవార్త**

వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమనిబందనలు పాటించి క్షేమంగా గమ్యానికి చేరుకోవాలని మహబూబాబాద్ రూరల్ ఎస్సై దిపికా రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జంగిలిగొండ క్రాస్ రోడ్డు వద్ద ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహన పత్రాలను తమ వెంట తెచ్చుకోవాలన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. ట్రాఫిక్ నిబంనదలు అతిక్రమిస్తే చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రమేష్‌కుమార్, జంగిలిగొండ సర్పంచ్ యాకసాయిలు, పోలీస్‌సిబ్బంది హుస్సేన్, రాజు, యువకులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి బాలికల వసతిగృహానికి సొంత భవనం నిర్మించాలి

**కురవి,జనవరి24,ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని ఎస్సి బాలికల వసతి గృహానికి సొంత భవనం నిర్మించి ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా బుధవారం సంబందిత వినతిపత్రాన్ని తహశీల్దారు సునిల్‌రెడ్డికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సి బాలికల వసతి గృహానికి సొంత భవనం లేక అద్దే భవనంలోనే ఉండాల్సి వస్తుందన్నారు. నూతన ప్రభుత్వం హయాంలోనైనా సొంతభవనం నిర్మించి ఇవ్వాలని వారు కోరారు. ఆయన వెంట ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరెందర్, మురళి, నాయకులు గణేష్, మహేష్, వినయ్, ప్రణయ్, వెంకి తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలి



**మహబూబాబాద్‌రూరల్,జనవరి 24,ప్రభాతవార్త**

సమాజంలో ప్రతి ఒక్కరు బాల్యం నుండి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు అన్నారు. బుధవారం స్థానిక ఫాతిమా స్కూల్‌లో పర్యావరణ పరిరక్షణ–సుస్థిర జీవనశైలి అనే అంశంపై నిర్వహించిన ఒక రోజు వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవవైవిద్యం ఆవశ్యకతను అర్ధంచేసుకుంటూ పాఠశాలల ఎకో క్లబ్‌ల ద్వారా వివిధ కార్యక్రమాలు విస్తృత ప్రచారాన్ని నిర్వహించాలని సూచించారు. ఒకరోజు వర్క్‌షాప్‌లో జిల్లాలోని ఎంపిక చేయబడిన ప్రభుత్వ, కెజిబివి, మోడల్‌స్కూల్ తదితర పాఠశాలల నుండి 50మంది టీచర్లకు, 150మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిసి ప్రాజెక్ట్ అధికారి విద్యాసాగర్, జిల్లా కోఆర్డినేటర్ వి.గురునాధరావు, అప్పారావు, చంద్రశేఖర్‌ఆజాద్, ఫాతిమా స్కూల్ ప్రధానోపాద్యాయురాలు ఆరోగ్యమేరి తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్‌సేన జిల్లా మహిళా అధ్యక్షురాలిగా స్రవంతిమోహన్‌నాయక్



**మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి24,ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా సేవాలాల్‌సేన మహిళ విభాగం అధ్యక్షురాలిగా మండలంలోని సోమ్లతండాకు చెందిన భూక్య స్రవంతిమోహన్‌నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం జాతీయ కోర్‌కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్‌నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్ననాయక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించిన జిల్లా కమిటీకి, రాష్ట్ర, జాతీయ నాయకులకు, మోతీలాల్‌నాయక్, సేవాలాల్‌వెంకన్ననాయక్, నందులాల్‌నాయక్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జాతి మనుగడ, జాతి శ్రేయస్సు కోసం మహిళా విభాగాన్ని బలోపెతం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్‌సేన జిల్లా అధ్యక్షుడు నందులాల్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాదావత్ రాంబాబునాయక్, జిల్లా అధికారి ప్రతినిధి సురేష్‌నాయక్, పట్టణ అద్యక్షుడు దిలీప్‌నాయక్, నరేందర్‌నాయక్, 6వ వార్డు అధ్యక్షుడు బోడ సుమన్‌నాయక్, వివిధ మండలాల సేవాలాల్‌సేన అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కథకళిలో సార్థిక అద్భుత ప్రదర్శన....

**ఇల్లందు,అర్బన్,జనవరి,ప్రభాతవార్త24:**



అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా సత్యనారయణపూరం దర్గాలో నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న పూకేస్ధారిక తనదైన శైలి సాంప్రదాయ నృత్య ప్రదర్శ చేసి పలువురి అకట్టుకుంది. అధునిక ప్రపంచంలో వెస్ట్రన్ డ్యాన్సులకు ప్రాధాన్యతను నిచ్చే ఈ తరం వారు సాంప్రదాయ నృత్యాలపై వైపు మొగ్గ చూపటం అత్యంత అరుదు. ఇలాంటి సందర్భంలో ఈ సార్థిక తాను నేర్చుకున్న కథకాళి నృత్య ప్రదర్శనచూపరులును మంత్రముగ్దులను చేసింది. నృత్యం ప్రారంభం నుంచి చివరి వరకు రెప్పవాల్చకుండా చూసారంటే సార్థిక ప్రదర్శన ఏ స్థాయిలో అకట్టుకుందోఇట్టే అర్థమైతుంది. ఇదిఇలా ఉండగా సార్థిక ఈ నృత్య ప్రదర్శన నేర్చుకోవటానికి దర్గా మాలిక్ లక్ష్మినారయణ ప్రోత్సావం చేప్పలేనిది. అయన తన స్వంతకర్చులతో ఈ పూకె స్ధారికకు నాట్యయం నేర్పిస్తునట్లు తెలుస్తుంది.

## క్రమశిక్షణకు మారుపేరుగా సెక్యూర్టీగార్డ్స్ నిలవాలి : జీఎం



**ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త23:**

సెక్యూర్టీ గార్డ్సు అంటే క్రమశిక్షణకు మారు పేరుగా నిలవాలని జీఎం జాన్ ఆనంద్ గార్డ్సుకు సూచించారు. ఈ నెల 26న సింగరేణి 24 ఏరియా గ్రౌండ్‌లో నిర్వహించే గణతంత్ర వేడకల సందర్భంగ గ్రౌండ్‌లో సెక్యూరిటీ గార్డ్సు నిర్వహించే మొబలైజేషన్ పరేడ్‌ను అయన పరిశీలించారు. ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం సందర్భంగ సింగరేణి అద్వర్యంలో అనేక సాంస్కృతిక కార్యాక్రమాలను నిర్వహించటం అనవాయితి, అందులో భాగంగపట్టణంలోని పలు పాఠశాలలకు ఆహ్వానం అందిస్తారు. దానికి అనుగణంగ ఏర్పాటు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అయన వెంట ఏరియాసివిల్ అధికారి రవికుమార్, సెక్యురిటి అధికారి అంజెరెడ్డి, డీవైజీఎం పర్సనల్ జీవి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు

## జేకే ఓసీని సందర్శించిన డైరెక్టర్



**ఇల్లందు,రూరల్,జనవరి, ప్రబాతవార్త23:**

ఇల్లందు ఏరియా పరిధిలోని జేకే ఓసీని ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ జి. వెంకటేశ్వరరావు విస్తృతంగ పర్యటించారు. ఈ సందర్భం పని జరిగేప్రాంతాన్ని అయన పరిశీలించారు. రోజువారి ఉత్పతత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్‌కు సంబంధించిన వివరాలను స్ధానిక జీఎం జాన్ ఆనంద్‌ను అడిగితెలసుకున్నారు. ఉత్పత్తి విషయంలో ఏలాంటి అటకం లేకుండా రక్షనతో కూడిన ఉత్పత్తి కోసం పాటు పడాలన్నారు. అయన వెంట అదికారులు మల్లరపు మల్లయ్య, ఆనంద్, బొల్లం వెంకటేశ్వరరావు, ప్రహ్లద్, శివప్రసాద్, అంజెరెడ్డి తదతరులు ఉన్నారు.

# రైతులకోసం కేంద్రంపై ఒత్తిడి చేస్తాం

**- తెలంగాణ, ఆంధ్రా, కర్నాటక రాష్ట్రాలలో రైతు శ్రేయస్సే ధ్యేయం - పామాయిల్ ధరలను పెంచడానికి కృషి**

**- ఆంధ్రా పామాయిల్ సంఘం రైతులతో వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల**

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :*
పామాయిల్ రైతాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనుచిత వైఖరితో భారీస్థాయిలో పామాయిల్ రైతులు నష్టపోతున్నారు. ఎక్కువుగా ఆంధ్రా ప్రాంతంలోను పామాయిల్ సాగులో ఉంది. గతంలో ఇంపోర్టు టాక్సులు తగ్గించి ,ఓయుఆర్ ధరలు పెంచడం వలన తెలంగాణ ధరలు సముచితంగా ఉన్నాయనే సదుద్దేశ్యంతో ఆంధ్రా ప్రభుత్వం కూడా తెలంగాణ ను ఆదర్శంగా తీసుకొని ఇక్కడి ఫార్ములాని





ఉపయోగించడంతో ఆంధ్రా పామాయిల్ రైతులు కొంతవరకు నిలదొక్కుకున్నారని వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని అల్లిపల్లి లో రాష్ట్ర పామాయిల్ సంఘం అధ్యక్షులు ఆలపాటి రామచంద్రప్రసాద్ నివాసంలో ఆంధ్రా పామాయిల్ సంఘం జెఏసి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మలకు వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా దాదాపుగా అర్థగంట సేపు ఆంధ్రా పామాయిల్ రైతుల ఘోస విన్నారు. గతంలో అనేక మార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి పామాయిల్ రైతుల సమస్యల గురించి వినతి పత్రాలు అందించినప్పటికీ ఎటువంటి ఫలితం లేదని ఎపి పామాయిల్ సంఘం అధ్యక్షులు బొబ్బా వీరరాఘవరావు తెలిపారు. వివిద కేంద్ర మంత్రులకు, పామాయిల్ సంఘం నేతలకు ధరలు పెంచాలని, వైబలిటీ ధరలు పెంచాలని వినతి పత్రాలు అందించినా గానీ స్పందన లేదని అన్నారు. అందుకే తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం ద్వారా తమ సమస్యలను వెలిబుచ్చడానికి తెలంగాణకు వచ్చినట్లు ఆయన తెలిపారు. ముందుగా తుమ్మలను శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ " రైతులు ఎవరైనా ఒక్కటే,ఆంధ్రా, తెలంగాణ,కర్నాటక అనే భేధాభిప్రాయాలు రైతాంగానికి లేవు. ఈ మూడు రాష్ట్రాలలో పామాయిల్ ధరలు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి, మూడు రాష్ట్రాల పాలకులందరం కలిసి రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఆంధ్రాలో పామాయిల్ దరలు తగ్గడం వలన పామాయిల్ పంటలపై రైతులు మక్కువ కనబరచలేకపోతున్నారు. దీని వలన ఉన్న పామాయిల్ వ్యవసాయాన్ని తగ్గించడమే కాకుండా క్రొత్తగా ఎవరూ కూడా పామాయిల్ సాగు వైపు ఆసక్తి కనబరచడం లేకపోతున్నారు. ఇదే పరిస్థితి తెలంగాణలో కూడా చిన్న చిన్నగా దాపురించే పరిస్థితి ఉంది. కర్నాటక రాష్ట్రంలో కూడా పామాయిల్ సాగు విస్తరణ ఇప్పుడిప్పుడే ముందడుగులో ఉంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనుచిత నిర్ణయం తో పామాయిల్ ధరలు అమాంతంగా తగ్గుముఖం పట్టాయి. ఈ విషయంపై అపేక మార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకువెళ్ళాము. మూడు రాష్ట్రాల ప్రజా ప్రతినిధులు,పాలకులు కలిసి కేంద్రం పై ఒత్తిడి తెచ్చి మా వంతు ప్రయత్నం కొనసాగిస్తాం " అన్నారు. కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ, అత్తులూరి వెంకటరామారావు, కె.వి. సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు, ఎరగొర్ల రాధాకృష్ణ,ఎర్రా వసంతరావు,కూకలకుంట మాధవరావు, రమేష్,తిరువీదుల జేమ్స్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యార్థుల నిరసన

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*



జీవోనెంబర్ 55ను రద్దు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ కళాశాల విద్యార్థులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం స్థానిక కళాశాల ముందు బైఠాయించి జరిపిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరభద్రం మాట్లాడుతూ రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ, హార్టికల్చర్ యూనివర్శిటీలోని భూములను హైకోర్టు నిర్మాణానికి కేటాయించడం ద్వారా యూనివర్శిటీలోని భూములను జీవవైవిద్యం దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. 100 ఎకరాల భూమిని నూతన హైకోర్టు నిర్మాణానికి కేటాయిస్తూ విడుదల చేసిన జీవో నెంబర్ 55ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కళాశాలకు చెందిన భూములు ప్రభుత్వం లాగేసు కుం టే భవిష్యత్‌లో వ్యవసాయ, హార్టికల్చర్ విద్యార్థుల పరిశోధనలు ఎక్కడ చేయాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మంద నాగకృష్ణ, రామ్ చరణ్, అగ్రికల్చర్ కళాశాల స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా సహస్ర చండీ హోమం

*అశ్వారావుపేట అర్బన్, జనవరి 24 ప్రభాతవార్త:*



వికెడివి కళాశాల ఆవరణలో బుధవారం సామూహిక సహస్ర చండీహోమం వైభవోపేతంగా జరిగింది. కామాఖ్యామృత శోధన వారిచే ప్రపంచ శాంతి సౌభాగ్యం కొరకు పూజ్య గురూజీ అమృతానంద సరస్వతి దివ్య ఆశీస్సులతో వేణుశ్యామ ఆధ్వర్యంలో ఈ క్రతువు నిర్వహించారు. 108 హోమ కుండములలో 1008 మందికి పైగా భక్తులతో ఈ కార్యక్రమాన్ని జరిపారు. భక్తులు భక్తిశ్రద్ధలతో హోమాన్ని నిర్వహించగా పలువురు భక్తులు తలకించారు. ఈ కార్యక్రమంలో కామాఖ్యామృత శోధన సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## అయోధ్య అన్నదాన సేవలో మండల భక్తులు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*



అయోధ్యలో జరిగిన బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ వేడుకను పురస్కరించుకొని భక్తులకు నిర్వహించిన అన్నదాన సేవ కార్యక్రమంలో మండలానికి చెందిన భక్తులు పాల్గొన్నారు. మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామానికి చెందిన కొనకళ్ళ సత్యనారాయణతో పాటు పలువురు అయోధ్యలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో శ్రీరాముని మీద గల భక్తిభావంతో తమవంతుగా అన్నదాన సేవలో రెండు రోజులు పాల్గొన్నారు. అత్యంత పవిత్రమైన ఈ కార్యంలో తాము పాల్గొనడం సంతోషకరంగా ఉందని భక్తులు పేర్కొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్రం

*అశ్వారావుపేట రూరల్, జనవరి 24 ప్రభాతవార్త:*
గత పదేళ్ళుగా అధికారంలో ఉన్న కేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగిన కార్యక్రమంలో అర్జున్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ కండ్లు తెరిపించేందుకు ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నారని అన్నారు. సంపద సృష్టికర్తలైన కార్మికుల బ్రతుకులపై మోడీ ప్రభుత్వం తీవ్రమైన దాడి చేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్‌లకు అప్పగిస్తుందని, మతాధ్యక్షులను రెచ్చగొడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నర్సింహారావు, వెంకటప్పయ్య, రామకృష్ణ, అప్పన్న, భారతి, ముత్తారావు తదితరులు పాల్గొన్నారు.







## సాయిల నర్సికి కాంగ్రెస్ పార్టీ ప్రశంసా



*దమ్మపేట రూరల్,జనవరి24 ప్రభాతవార్త :*
గత డిశంబర్ లో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కోసం , అభ్యర్థి గెలుపుకోసం శక్తివంచన లేకుండా నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసా పత్రాలను అందిస్తుంది. ఈ క్రమంలో గాంధీభవన్‌లో జరిగిన కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో కాంగ్రెస్ వ్యవమారాల ఇంచార్జ్ దీపుదాస్ మున్షీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక జరిగింది. దీనిలో ఖమ్మం జిల్లా కు మొదటి స్థానం దక్కగా ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లికి చెందిన సాయిల నర్సింహారావుకు రాష్ట్ర స్థాయిలో ఐదవ స్థానం లభించింది. ఈ మేరకు ఆమె చేతులుమాదుగా ప్రశంసా పత్రాన్ని పొందారు. ప్రచారంలో డోర్‌టుడోర్ ప్రోగ్రాం చేసి , విస్తృతంగా ప్రచారం చేయడంలో కృషి చేసిన నర్సికీ ప్రశంసలు రావడం పట్ల పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు.

## ఎంపి వద్దిరాజుకు మెచ్చా జన్మదిన శుభాకాంక్షులు

*దమ్మపేట ఏజెన్సీ,జనవరి 24, ప్రభాతవార్త:*



రాజ్య సభ సభ్యులు, ప్రముఖ గ్రానైట్ వ్యాపాస్థులు వద్దిరాజు రవించంద్ర జన్మదినం సందర్భంగా ఖమ్మంలోని ఆయన స్వగృహంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పుష్ప గుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో హరికృష్ణ ఉన్నారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



*అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం హరిత మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని, లింగ అసమానత, ఆరోగ్య సంరక్షణ, బాల్య వివాహాలు వంటి సమస్యలతో పోరాడుతున్న సమాజంలో అన్ని సవాళ్ళను ఎదుర్కోవాలని అన్నారు విద్య ద్వారానా వీటిని ఎదుర్కోవడం సాధ్యమౌతుందని కావున కష్టపడి చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తుంది: ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



**కొణిజర్ల,జనవరి24,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రభుత్వం వంద రోజుల్లో ఆరు గంటలు అమలు చేసి తీరుతుందని కొణిజర్లలో కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కుల పంపిణీ సందర్భంగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. కొణిజర్ల మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ స్థానిక మండల తహశీలానదర్ తప్సీ ల్‌హుస్సేన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ హాజరై అర్హులైన 24మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, ఎన్నికల హామీగా రాష్ట్ర ప్రజలకు కాంగ్రేస్ ప్రజా ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లోనే అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోసు మధు, ఎంపిడివో కె.మహాలక్ష్మి, స్థానిక కొణిజర్ల సర్పంచ్ కాంగ్రేస్ నాయకులు, సూరంపల్లి రామారావు, కాంగ్రేస్ పార్టీ కొణిజర్ల మండల అధ్యక్షులు వడ్డే నారాయణరావు, కాంగ్రేస్ నాయకులు కోసూరి శ్రీనివాసరావు, పెద్దమునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు, కొణిజర్ల మండల టిడిపి అధ్యక్షులు తాతా సుధాకర్, వివిధ గ్రామాల కాంగ్రేస్ నాయకులు, మండల అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం...



**కారేపలి, జనవరి 24, ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6గ్యారంటీ హామీలను అమలు చేస్తామని గిరిజన ప్రాంతాల అభివృద్దికి అందరూ సహకరించాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్‌నాయక్ బుధవారం పేర్కొన్నారు. అప్పాయిగూడెం రైతు వేదిక నాయక్ 41మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను అందజేశారు. రాష్ట్రం ఏర్పాటుకు అందరూ సమిష్టిగా పోరాటం చేసిన ఫలితంగా తెలంగాణ వచ్చిందన్నారు. విభజన సమయంలో తెలంగాణ రాష్ట్రానికి రూ. 17,500ల కోట్లు మిగులు బడ్జెట్ ఉంటే గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 7లోల కోట్లు అప్పులతో కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పగించిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు కష్టపడి పని చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఇచ్చిన 2గ్యారెంటీ పతకాలను చేస్తామన్నారు. మహిళకు ఉచితంగా బస్ పౌకర్యం కల్పించడంతో పాటు ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10లక్షలు వైద్య సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతం కావడంతో ప్రతిదీ ఐటీడీఏ ద్వారానే జరగవలసి ఉంటుందని సంబంధిత అధికారులు సహాకారంతో గిరిజన కుటుంబాల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలతోనే ప్రభుత్వ అధికారులు ఉండాలని లక్ష్యంతోనే ఇటీవల ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహించడం ఇదే ఇందిరమ్మ రాజ్యమని తెలిపారు. పోడు సాగుదారులకు న్యాయం చేసేందుకే అప్పటి ప్రభుత్వం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో పోడు భూములకు పత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. కొణిజర్ల, కారేపల్లి, ఏన్కూరు, జూలురుపాడు మండలాల్లో నెలకొన్న పోడు సమస్య పరిష్కారానికై తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై పి రామారావు, ఆర్ఐ నర్సింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు తలారి చంద్రప్రకాష్, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, ఎంపీపీ మాలోత్ శకుంతల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, ఎండి అనీఫన, అబ్బాయిగూడెం సర్పంచ్ అజ్మీర అరుణ, సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల చదివే సమాజానికి మేలు



**కారేపల్లి, జనవరి 24, ప్రభాతవార్త :** బాలిక సాధికారత విద్య ద్వారానే సాధ్యమని, కుటుంబం బాగుపడాలంటే ఆడపిల్లల చదువే మార్గమని ర ఏఎస్ఐ, రాజకుమారి బుధవారం పేర్కొన్నారు. కస్తూర్బా బాలిక పాఠశాల జూనియర్ కళాశాలలో బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు కళాశాలలో డ్రాయింగ్, ఎస్సై రైటింగ్ పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ ఝాన్సీ సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్దినీలు ఆట,పాటలు, వివిధ రకాల స్కిట్లతో అలరించారు. ఆడ పిల్లలు చదువుకునేప్పుడే కుటుంబం బాగుప డు తుందని, తదనుగుణంగానే బాలికల చదువుకు ప్రభుత్వాలు ప్రతమ ప్రాముఖ్యతను కల్పిస్తున్నాయని అన్నారు. ఆడ పిల్లఉ నేడు అన్ని రంగాల్లో రాణించి విజయాలు సాధిస్తూ ముందుకెళ్ళడమే లక్ష్యంగా పెట్టుకుంటేనే ఉన్నత లక్ష్యాన్ని చేరుకుంటారాన్నరు. విజేతలకు ఏఎస్ఐ రాజకుమారి, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్‌ల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మమత, సంధ్య, ఝాన్సీ, కవిత, నూర్జహాన్, అన్నపూర్ణ, సమీన కౌటర్, వసంత పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలపై ప్రచారం



**కారేపల్లి,జనవరి 24, ప్రభాతవార్త :** కారేపల్లి మండల పాతకమలాపురంలో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పంచాయితీలోని వివిధ గ్రామాలకు చెందిన రోగులు ఈ వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. వారికి మందులను అందజేశారు. దీర్ఘకాలిక రుగ్మతలు ఉన్న వారిని గుర్తించి వారి పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ పద్మ, మంగ్యా, వీఏవో అధ్యక్షురాలు కొత్త మంగతాయి, కార్యదర్శి అజ్మీర రోజా, ఏఎన్ఎం ధారావత్ కళావతి, విజయ, అంగన్వాడీ టీచర్ అనసూయ, వైరా ఎమ్మెల్యే అనుచరుడు కొత్త వెంకటేశ్వర్లు, కోడిమళ్ళ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

– కేంద్ర పథకాలపై ప్రచారం

కేంద్ర పథకాలపై పాత కమలాపురంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ప్రత్యేక ప్రచార రథంలో ప్రభుత్వ పథకాలపై వికాసిత భారత్ పేరుతో రూపొందించిన వీజువల్స్ రూపంలో ప్రజలకు వివరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# ప్రతిఒక్కరూ బాలికల క్షేమాభివృద్ధికి కృషి చేయాలి



**కొణిజర్ల,జనవరి24,ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కొణిజర్ల మండలంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలో పెద్దగోపతి జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్, చిన్నగోపతి యుపిఎస్ పాఠశాల నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్ కోయిన్ని శంకర్‌రావు ఆయా పాఠశాలల్లో విద్యార్థినిలకు బాలబాలికల చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో నేటికి ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో బాలికలపై అనేక రూపాల్లో వివక్షత జరుగుతూనే ఉందని, బాలికల పట్ల కొందరు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి విద్యావంతులైన ప్రపంచంలో కూడా ఇలాంటి సంఘటనలు చేసుకోవడం దురదృష్టకరమని, ప్రతిఒక్కరూ బాలికల పట్ల వివక్షత విడిచి వారి క్షేమాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఈటి, టిఎస్‌యుటిఎఫ్ నాయకులు రంజాన్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# అందరూ చదవాలి అందరూ ఎదగాలి



**కొణిజర్ల,జనవరి24,ప్రభాతవార్త:** అందరూ చదవాలి అందరూ ఎదగాలి అనే నినాదంతో తెలంగాణ అల్పసంఖ్యాకుల గురుకుల పాఠశాల ఖమ్మం బాలుర1 ప్రిన్సిపాల్ ఆర్.సైదులు, అధ్యాపక బృందం, విద్యార్థులతో మండల పరిధిలో తనికెళ్ల, అమ్మపాలెం గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్.సైదులు మాట్లాడుతూ అల్పసంఖ్యాకకుల గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, ఉచిత భోజనం, వసతి, ఉత్తమ విద్యా నైపుణ్యాలను గూర్చి ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంచడం జరిగిందని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరానికి జరగబోయే అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిటాల రవికి ఎమ్మెల్యే మాలోతు నివాళులు



**వైరా,జనవరి24,ప్రభాతవార్త:** శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ పరిటాల రవి 19వ వర్ధంతి వైరా ఆర్‌టిసి బస్టాండ్‌లో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం 100 మందికి అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, టౌన్ ప్రెసిడెంట్ ఏదునూరి సీతారాములు, శీలం వెంకటనర్సిరెడినడ, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, పొదిల హరినాధ్, చెరుకూరి కిరణ్, కట్ల సంతోష్, పల్లపు కొండలరావు, కర్నాటి హనుమంతరావు, మిట్టపల్లి నాగి, ఫణితి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు, కాంగ్రేస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాందాస్‌కు సంతోష్ తేనేటి విందు



**వైరా,జనవరి24,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ వైరా బస్టాండ్ ప్రక్కన గల కాంగ్రేస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్ నివాసానికి తేనేటి విందుకు బుధవారం ఉదయం హాజరయ్యారు. కార్యకర్తలు ఎంత కష్టపడి కృషి చేసి నా గెలుపులో కీలకపాత్ర పోషించారని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ను కట్ల సంతోష్, కల్పన దంపతులు, కుటుంబ సభ్యులు శాలువాతో సత్కరించి వారి నివాసానికి వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ తేనేటి విందులో కాంగ్రేస్ పార్టీ నాయకులు టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరు సీతారాములు, పొదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, పల్లపు కొండలు, గుత్తికొండ వీరబాబు, పాణెం భాస్కర్, కంభంపాటి సత్యనారాయణ, నంద్రు నాగరాజు, మల్లు రామకృష్ణ, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బిడికె.రత్నం, యామాల భాస్కర్, రేచర్ల విశ్వనాధం, రెక్కటి సురేష్, షేక్ మోషిన్, అంబడిపూడి నాగరాజు, అంబడిపూడి పెద్ద రవి, సిఐ సాగర్, ఎస్సై మేడా ప్రసాద్ పాల్గొన్నారు.

# సత్తుపల్లి డిపోలో డ్రైవర్స్ డే వేడుకలు

### ప్రమాద రహిత డ్రైవర్‌కు ఘన సన్మానం

*సత్తుపల్లి, జనవరి 24, ప్రభాతవార్త:* సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో డ్రైవర్స్ డే వేడుకలను ఆర్టీసీ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎస్‌ఐ కుష్ కుమార్, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. ప్రతి నిత్యం ఉదయం 4. గంటల (మొదటి బస్సు డ్రైవర్) లకు ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 27 సంవత్సరాలుగా ఎటువంటి ప్రమాదానికి గురి కాకుండా ప్రమాద రహిత డ్రైవర్‌గా ఉన్న ఏవిఎన్ రావు ను అసిస్టెంట్ మేనేజర్ పి. విజయశ్రీ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎస్‌ఐ కుష్ కుమార్ ఆధ్వర్యంలో డ్రైవర్ సోదరు లందరికీ పుష్ప గుచ్ఛాలు అందజేసి డ్రైవర్స్‌డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్‌ఐ కుమార్ కుష్ కుమార్ మాట్లాడుతూ ఆర్టీసీకి డ్రైవర్లే వెన్నుముక అన్నారు. ప్రమాద రహిత డ్రైవర్లుగా ప్రతి డ్రైవర్ గుర్తింపు పొందాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనం నడుపరాదన్నారు. ప్రయాణికులను సురక్షితంగా వారి వారి గమ్యాలకు చేర్చే విధంగా ప్రతి డ్రైవర్ కృషి చేయాలని ఎస్‌ఐ కుష్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా డ్రైవర్లందరికీ డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, అసిస్టెంట్ ఇంజనీర్ సాహితి, వి.డి. రెడ్డి, కాంతారావు, డిఐ ప్రభాకర్, ఏడిసిలు తిరుపతయ్య, చిన్నపురెడ్డి, జగన్నాథం, రామ్ కుమార్, డ్రైవర్లు కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లి వార్త

### ఎమ్మెల్యే దంపతులను సన్మానించిన నాయకులు



*తల్లాడ, జనవరి 24, ప్రభాతవార్త* సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా దయానంద్ రాగమయి దంపతులను బుధవారం తల్లాడ మండల నాయకులు సత్తుపల్లిలో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోపాలపేట గ్రామ నాయకులు ఆ గ్రామంలో కమ్యూనిటీ హాల్ ప్రారంభానికి హాజరు కావాలని ఆహ్వానించారు. అలాగే బుగ్గవాగు మీద బ్రిడ్జి, రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు, దిరిశాల నరసింహారావు, టిడిపి తల్లాడ మండల అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వరరావు, గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, ఉప సర్పంచ్ వల్లగుండ్ల కృష్ణ, నాయకులు పేరసాని వెంకటయ్య, నున్నా తిరుమలయ్య, రాయల సీతారామారావు, అమరనేని సత్యనారాయణ, కూచిపూడి రమేష్, పేరసాని సత్యనారాయణ, సాయిన్ని నాగయ్య, పేరసాని రాజేశ్వరరావు, నున్నా శ్రీనివాసరావు, తాళ్ళ వెంకటేశ్వర్లు, దారా ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

### ఏఐటియుసిలో చేరిన పలువురు కార్మికులు

*సత్తుపల్లి, జనవరి 24, ప్రభాతవార్త:* సత్తుపల్లి పివి. నర్సింహారావు సింగరేణి క్వార్టర్స్ నందు పని చేస్తున్న పలువురు కార్మికులు ఏఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు సూర్యప్రకాష్, కాగితం వెంకటేశ్వర్లు, తడికమళ్ల యోబు ల ఆధ్వర్యంలో బుధవారం ఏఐటియుసి సంఘంలో చేరడం జరిగింది. ఈ సందర్భ కార్మికుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మూడు సంవత్సరాలుగా పని చేస్తున్నా కనీస వేతనాలు ఇవ్వడం లేదని, పీఎఫ్ ఖాతాల నెంబర్స్ ఇవ్వలేదని, కార్మికులకు రక్షణగా పరికరాలు ఇవ్వాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ సింగరేణి యాజమాన్యంను కోరారు. కాంట్రాక్టర్లు ప్రతి నెల 10వ తేదీ వచ్చేలోగా కార్మికులకు వేతనాలు ఇవ్వడంతో పాటా పిఎఫ్ ఖాతాలు వారి వారి ఖాతాలలో జమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల వేతనాల పెంపుదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించి హైపవర్ బి వేతనాలు సాధించుకుందామని ఈ సందర్భంగా కార్మికులకు హామీ ఇచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకుకోవడం జరిగింది. సంఘం అధ్యక్షులుగా కె. వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా స్రవంతి, బి. రమేష్, ఐ. సారమ్మ, శకుంతల, అనీల్ కుమార్, సీహెచ్. వీర్రాజు, ఎం.జమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



### అన్యాక్రాంతమైన పంగిడి చెరువును పరిశీలించిన ఆర్డిఓ



*కల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త* మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో అన్యాక్రాంతానికి గురైన పంగిడి చెరువును కల్లూరు ఆర్డీఓ అశోక్ చక్రవర్తి తహశీల్దార్, అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు.

### పార్లమెంట్ లక్ష్యంగా బిఎస్పి శ్రేణులు పనిచేయాలి

*మహబూబాబాద్‌నెట్‌వర్క్ సెంటర్, జనవరి24, ప్రభాతవార్త* మహబూబాబాద్‌పార్లమెంట్ గెలుపే లక్ష్యంగా బిఎస్పి శ్రేణులు పనిచేయాలని బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందికంటి విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం జిల్లాలోని బిఎస్పి కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ



ముందుగా అంబేద్కర్, కాన్షిరాం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గతంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నుండి గెల్చిన అభ్యర్థులు కేవలం మనువాద సిద్ధాంతంతో వారివారి పార్టీ నాయకులు చెప్పిన మాటలు వింటూ ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మహబూబాబాద్ గిరిజన జిల్లా అయినప్పటికీ గిరిజనుల భూములను లాక్కున్న చరిత్ర గత ప్రభుత్వాలకు ఉందన్నారు. పూలే, బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంతం మానవత్వంతో కూడిన బిఎస్పికి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్, బానోత్ రవీందర్‌నాయక్, ఉపేందర్, ప్రసాద్‌రావు, విజయ్‌కాంత్, శివకుమార్, రఘు, మధు, ఏడు అసెంబ్లీ నాయకులు పాల్గొన్నారు.

## తల్లాడ పంచాయతీలో విధులు నిర్వర్తించడం ఎంతో సంతృప్తినిచ్చింది

### - తల్లాడ కార్యదర్శి వై. సువర్ణ ఉమ



*తల్లాడ, జనవరి 24, ప్రభాతవార్త* తల్లాడ మేజర్ పంచాయితీలో ఏడాదిపాటు విధులు నిర్వర్తించిన తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని కార్యదర్శి వై. సువర్ణ ఉమ అభిప్రాయపడ్డారు. తల్లాడ పంచాయితీ నుండి ఖమ్మం రూరల్ మండలం, పెద్ద తండా పంచాయతీ కార్యదర్శిగా బదిలీ అయిన సందర్భంగా సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, వీడీసీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయంగా చైతన్యవంతమైన తల్లాడ మేజర్ పంచాయితీలో కార్యదర్శిగా పనిచేసిన తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని, తాను మొన్నటి వరకు ఎస్సీ కార్పొరేషన్‌లో విధులు నిర్వర్తించడం జరిగిందని తెలిపారు. ఏడాది కాలంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్థుల సహకారంతో పంచాయితీ అభివృద్ధికి తన శక్తి మేరా కృషిచేశానని, అంతే గాక గ్రామస్థుల సహకారంతో రోడ్లు ఊడవటం కోసం ఓ యంత్రాన్ని కొనుగోలు చేయడంతో పాటు సామాన్య ప్రజల నుంచి ధనవంతుల వరకు ఎవరు మరణించినా, వారిని స్మశాన



వాటికకు తీసుకెళ్ళేందుకు వైకుంఠరథాన్ని కూడా ప్రజల భాగస్వామ్యంతో కొనుగోలు చేయడం తనకు గొప్ప సంతృప్తినిచ్చిందని, తల్లాడ పంచాయితీని తన జీవితాంతం గుర్తుంచుకుంటానని అన్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జట్పీటీసీ దగ్గుల రఘుపతిరెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, వేమిశెట్టి నాగన్న, పొట్టేటి బ్రహ్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, బొడ్డు వెంకటేశ్వరరావు, బొడ్డు రామలక్ష్మణ్, తేళ్ళూరి రఘు తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి

*కల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త*



ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి ఏటూరి సోమశేఖరశర్మ బుధవారం కల్లూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు 10/10 ఏ విధంగా తెచ్చుకోవాలని, అలాగే ఏ ఒక్కరు కూడాను ఫెయిల్ అవ్వకుండా తప్పకుండా ఎలా సామర్థ్యాలను నేర్పించుకోవాలనే అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. అలాగే చిన్నారులతో కూడా మాట్లాడారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పది విద్యార్థులు 45 మందికి తగు సూచనలు, సలహాలు చేశారు. పదవ తరగతి చదివిన తరువాత ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి మంచి కళాశాల ఎంపిక చేసుకోవాలని, ఎంపిసి నందు, బైపిసి నందు, ఆర్ట్స్ గ్రూప్ లందు మంచి కళాశాలల్లో సీట్లు సాధించాలని కోరారు. అలాగే చెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు సూచనలు, సలహాలు చేశారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రతి ఒక్క పదవ తరగతి విద్యార్థి తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలని సూచించి, ఆశీర్వచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు బాలికోన్నత పాఠశాల హెచ్ఎం పద్మావతి, చెన్నూరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్లారెడ్డి, మచ్చా మాధవరావు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించండి



*కల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త* రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని కోరుతూ బుధవారం కల్లూరు జాతీయ రహదారి వెంబడి ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. దుకాణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రజల, పోలీసుల మధ్య సమన్వయ అవగాహన ఉండాలని, సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా దానికి గురైతే 1930కు ఫిర్యాదు చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ఉపేందర్, విజయ్‌కాంత్, బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నంబర్‌ప్లేట్లు లేని ద్విచక్రవాహనాలపై ప్రత్యేక డ్రైవ్



*కొత్తగూడెం క్రైం, జనవరి 24 - ప్రభాతవార్త:*
నంబర్‌ప్లేట్లు లేకుండా రోడ్లపై తిరుగుతున్న ద్విచక్రవాహనాలపై పట్టణ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొత్తగూడెం డివిజన్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో తిరిగే బైక్‌లపై డ్రైవ్‌నిర్వహించినట్లు డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు.



బుధవారం రాత్రి అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో సరైన పత్రాలు, నంబర్‌ప్లేట్లు లేని బైక్‌లను కొత్తగూడెం రైల్వే స్టేషన్‌కు తరలించారు. సరైన పత్రాలు లేని వాహనాలను రైల్వే స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ నిర్వహించారు. నంబర్ ప్లేట్లు లేని వాహనదారులతో మాట్లాడారు. ఈ డ్రైవ్‌లో అన్ని పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుతాం

*కట్టంగూర్,జనవరి 24,ప్రభాతవార్త*
ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని, హామీలను విస్మరిస్తే టిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పీటిసి తరాల బలరామ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం టిఆర్ఎస్ పార్టీని స్థాపించి ప్రాణాలు పణంగా పెట్టి కెసిఆర్ స్వరాష్ట్రాన్ని సాధించారని, రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్‌తోనే కొత్త రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందనే నమ్మకంతో రెండు పర్యాయాలు ప్రజలు తమ పార్టీకి పట్టం కట్టారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అకుంఠిత దీక్షతో పనిచేసే అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా వినూత్న సంక్షేమ పథకాలను అమలుచేయడంతోపాటు అభివృద్ధిలోనూ తెలంగాణను దేశంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. అయినప్పటికీ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుతూ కాంగ్రెస్‌కు పట్టం కట్టారని, ప్రజాతీర్పును తమ పార్టీ గౌరవిస్తుందని చెప్పారు. గత ఎన్నికల్లో ఓటమికి గల కారణాలను విశ్లేషించుకున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకున్నా ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని స్పష్టంచేశారు. తమ పార్టీకి సంస్థాగతంగా బలమైన కేడర్ ఉందని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అధికంగా తమపార్టీ వారే ఉన్నారన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పటిష్టమైన కార్యచరణ చేపట్టినట్లు తెలిపారు. త్వరలో మండల,జిల్లా కమిటీలను ఏర్పాటు చేయడంతో పాటు అనుబంధ విభాగాల కార్యవర్గాలను ఏర్పాటు చేసి పార్లమెంట్ ఎన్నికలకు క్యాడర్‌ను సన్నద్ధం చేస్తున్నామన్నారు. ఫిబ్రవరిలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాలను ఏర్పాటు చేస్తామని, ఈ సమావేశాలకు అధినేత కేసిఆర్, కేటీఆర్, హరీష్‌రావులు హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో గులాబీ జెండా గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జడ్పీటిసి తరాల బలరామ్, వడ్డె సైదిరెడ్డి, వ ం షేక్ జానిపాష, రెడ్డిపల్లి మనోహర్ పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి

*కామేపల్లి,జనవరి 24, ప్రభాతవార్త :*
ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు పట్టభద్రులు వచ్చే నెల 6వ తేదీలోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ సిహెచ్ సుధాకర్ బుధవారం కోరారు. 2020 నవంబర్ 1నాటికి ఢిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు ఓటు హక్కు పొందెందుకు ఫారం 18ద్వారా ఆన్‌లైన్ ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. గతంలో ఎమ్మెల్సీ ఓటు ఉన్న వారు కూడా మరల కొత్తగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ధరఖాస్తుదారులు ఫారం 6 18తో పాటు డిగ్రీ సర్టిఫికెట్, ఓటర్ ఐడి, ఆధార్ కార్డు జిరాక్స్‌లపై గెజిటెడ్ అదికారి అట్టే స్టేషన్ చేసి సమర్పించాలని అన్నారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్దానానికి ఫిబ్రవరి 6న ఓటర్ లిస్ట్ తుది జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ధరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## బాలికలు ఆరోగ్యంగా ఉండి విద్య రంగంలో రాణించాలి...



*కామేపల్లి, జనవరి 24, ప్రభాతవార్త :*
ఆరోగ్యమే... మహాభాగ్యమని డా॥ జి శిరీష, ఆర్‌బిఎస్‌కె డాక్టర్లు మణి, మాదవిలు పేర్కొన్నారు. కామేపల్లి ప్రభుత్వ ఆశ్రమ గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్ధినీలకు బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తహీనతను నియంత్రించేందుకై రక్త నమూనాలను కూడా సేకరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... బాలికలు ఆరోగ్య విషయంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. పోషఖ విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకొని రక్తహీనతను నియంత్రించాలని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యారంగంతో పాటు ఆరోగ్య రంగంలో కూడా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో బి దూప్‌సింగ్, హెల్త్ సూపర్‌వైజర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలను సంరక్షించుకోవాలి

**బాలికా దినోత్సవ వేడుకల్లో సూపర్‌వైజర్ రేణుకారెడ్డి**

*డిండి,జనవరి 24,ప్రభాతవార్త*
జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు డిండి మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో, ప్రైమరీ స్కూల్లో, హైస్కూలలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ కల్లు రేణుకారెడ్డి మాట్లాడుతూ నిత్యం ఎక్కడో ఒకచోట బాలికలు, మహిళలపై దాడులు జరుగుతున్న ఘటనలు వెలుగు చూస్తూనే ఉన్నాయని, ఇంటా,బయటా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని,ముఖ్యంగా లైంగిక వేధింపులు, దాడులు నిత్యకృత్యంగా తయారయాయన్నారు. స్త్రీలు మానసికంగా,శారీరకంగా అనేక రూపాల్లో వేధింపులకు గురవుతున్నారని, అటువంటి దాడులు,వేధింపుల నుంచి రక్షణ పొందేందుకు బాలికలు,మహిళలకు అండగా అనేక చట్టాలు అమల్లో ఉన్నాయన్నారు. సమాజంలోని అసమానతలను తొలగించడానికి, సామాజిక సమతౌల్యాన్ని కాపాడటానికి, బాలికలను సంరక్షించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. వారికి రక్షణగా ఉన్న చట్టాలను సమర్థంగా వినియోగించు కోగలిగితే స్త్రీ శక్తిని మరే ఇతర శక్తీ అడ్డుకోలేదని, మహిళలకు రక్షణగా ఉన్న కొన్ని ప్రత్యేక చట్టాల గురించి జాతీయ బాలికా దినోత్సవం. సందర్భంగా మండలంలోని చెరుకుపల్లి హైస్కూల్లో, కేజీబీవీ స్కూల్లో బాలిక దినోత్సవ సందర్భంగా ఆటలపోటీలు, వ్యాసరచన పోటీలు, పెయింటింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూలు హెడ్మాస్టర్లు పెంటావతి, అడపాల రాంరెడ్డి, ప్రిన్సిపాల్, టీచర్లు, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, సత్యవాణి, చంద్రకళ, లావణ్య పాల్గొన్నారు.

## యూటిఎఫ్ గుండ్లపల్లి నూతన కమిటీ ఎన్నిక

*డిండి,జనవరి 24,ప్రభాతవార్త*
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గుండ్లపల్లి(డిండి) మండల మహాసభలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డిండి యందు నిర్వహించారు ా జిల్లా ఎఫ్.డబ్లు.ఎఫ్ కన్వీనర్ గేర నర్సింహ పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సిపిఎస్‌ని రద్దుచేసి, పాత పెన్షన్ అమలు చేయాలని, బదిలీలు,( పమోషన్లను చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేయాలని, బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుండ్లపల్లి మండల అధ్యక్షులుగా గండ మల్ల రామారావు,ప్రధాన కార్యదర్శిగా పవన్ నారోజు, ఉపాధ్యక్షులుగాకాంపల్లిజయరాజు, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎం. సుజాత, కోశాధికారిగా వి.శ్రీనయ్య,మహిళా కన్వీనర్‌గా ఉషారాణి, కన్వీనర్ గా బి.యాదయ్య ఎన్నికయ్యారు.




## పోషకాహారం లోపం వల్లనే విద్యార్థుల్లో రక్తహీనత



*నేలకొండపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:*
పోషకాహర లోపం వల్లనే విద్యార్ధులలో రక్తహీనత పెరుగుతుందని నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కే ంద్రం వైద్యాధికారి డాక్టర్ రచ్చ
శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. రక్తహీనత రహిత (ఎనిమియా ముక్త) భారత్ కార్యక్రమంలో భాగంగా వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు విద్యార్ధులకు రక్తహీనత పరీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ వైద్య,ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి తగిన చికిత్సలను అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణను రూపొందించిందని ఆయన చెప్పారు. 8వ తరగతి నుంచి ఇంటర్ చదువుకునే విద్యార్ధులకు సంభందిత స్క్రీనింగ్ పరీక్షలు చేయనున్నదన్నారు. వైద్య, విద్య, సంక్షేమశాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని పూర్తిగా విజయవంతం చేసేందుకు ఏర్పాటు చేసారన్నారు. దీంట్లో భాగంగా మండలంలో డాక్టర్ ఎన్.చంద్రప్రకాష్, డాక్టర్ జి.అమూల్య, ఇతర వైద్య బృందం నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో విద్యార్ధులకు రక్తహీనత పరీక్షలు జరిపే కార్యక్రమం చేపట్టిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రమేష్, స్దానిక పిహెచ్‌సి సిహెచ్‌వో చావ దుర్గ, హెచ్ఇవో వీరన్న, హెల్త్ అసిస్టెంట్ జ్యోతి, ఆశకార్యకర్త రమ తదితరులు పాల్గొన్నారు.



## మహాసభల ప్రచార పోస్టర్లు ఆవిష్కరణ

*కామేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:*
టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో కామేపల్లి మండలం గోవింద్రాల, పొన్నెకల్లు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహాసభలకు సంబంధించిన ప్రచార పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు.రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభల పోస్టర్లను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.నాగేశ్వరరావు, కోటీశ్వరమ్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొండి కుమారస్వామి, ఎండీ మున్వర్, మోహన్‌రావు, కమల్, పార్వతి, రవికుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు

*కామేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:*
మోటార్ సైకిల్‌ను ఆటో ఢీకొనడంతో దంపతులు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం కెప్టెన్ గ్రామం వద్ద బుధవారం చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు స్దానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.చంద్రుగొండ మండలం గనికపాడుకు చెందిన మధుబాబు, అతని భార్య ప్రవళిక మోటార్ సైకిల్‌పై కామేపల్లిలో జరుగుతున్న ఫంక్షన్‌కి వెలుతుండగా ఆటో ఢీకొంది.దీంతో వారు తీవ్రంగా

# పకడ్బందీగా గణతంత్ర వేడుకల ఏర్పాట్లు చేయాలి

**- పరిశీలించిన కలెక్టర్ ప్రియాంక ఆల**



కొత్తగూడెం, జనవరి 24 - ప్రభాతవార్త: గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం ప్రగతి మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ నెల 26వ తేదీన శుక్రవారం ఉదయం 9 గంటలకు ప్రగతి మైదానంలో జరగనున్న వేడుకలకు అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని చెప్పారు. వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలు వీక్షణకు ఆకర్షణీయంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. వేడుకల కార్యక్రమం మినిట్ టూ మినిట్ ఎప్పటికప్పుడు ప్రకటించేందుకు వీలుగా వ్యాఖ్యాతలను ఏర్పాటు చేయాలని డీపీఆర్‌వోను ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి లబ్దిదారులకు అసెట్స్ పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్టేజిని పూలతో అందంగా ముస్తాబు చేయాలని ఉద్యాన అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్‌రాజు, డీసీవో వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బీ ఈఈ భీమ్లా, ఇరిగేషన్ ఈఈ అర్జున్, ఉద్యాన అధికారి జినుగు మరియన్న తదితరులు పాల్గొన్నారు.



## మన ఊరు మనబడి పనులను వేగవంతం చేయాలి : కలెక్టర్

కొత్తగూడెం, జనవరి 24 - ప్రభాతవార్త: మన ఊరు మనబడి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం పాత పాల్వంచలోని ప్రాథమిక పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించి పనులు నత్తనడకన జరుగుతున్నాయని, వేగవంతం చేయాలని పర్యవేక్షణ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి, పంచాయతీ రాజ్ డీఈ వెంకటేశ్వరరావు, సీడీపీవో కనకదుర్గ ఉన్నారు.

## కన్నులపండుగగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహాత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## సిటి స్టైల్ జిమ్ క్రీడాకారుడిని అభినందించిన జిల్లా కల్టెకర్ ప్రియాంక అలా



భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త: ముంబైలో డిసెంబర్ 20 నుంచి 24 వరకు జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన గాలి రామ్మోహన్ రావు అనే క్రీడాకారుడు బంగారు పథకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ క్రీడాకారుడు గతంలో కూడా జాతీయస్థాయిలో నాలుగు బంగారు పథకాలను సాధించడం జరిగింది. ఈ బంగారు పథకాలు సాధించిన క్రీడాకారుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అభినందించారు. అంతేకాకుండా తర్వాత జరగబోయే ఇంటర్నేషనల్ పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవీ రామిరెడ్డిని కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు క్రీడా పరంగా పేరు తీసుకువస్తున్నటువంటి రామిరెడ్డిని, రామ్మోహన్‌రావుని అభినందించారు.

## భద్రాద్రి రామయ్య సేవలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారిని బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ దర్శం చుకున్నారు. బుధవారం శ్రీస్వామి వారి దర్శనార్థం దేవస్థానం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబా, ఇన్స్‌పెక్టర్ రామిరెడ్డి ఘనస్వాగతం పలికారు. అర్చకస్వాముల వేదమంత్రోచ్ఛరణాల నడుమ మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. ఎస్పీ ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఎస్పీ వెంట భద్రాచలం సీఐ నాగరాజురెడ్డి, ఎస్సై పి.వి.ఎన్.రావులు ఉన్నారు.

# సరిహద్దు భద్రతపై అప్రమత్తంగా ఉండాలి



**-చెన్నాపురం ధర్మారం సిఆర్పిఎఫ్ క్యాంపుల పరిశీలన**

**-సిఆర్‌పిఎఫ్ బలగాలకు తగు సూచనలు**

**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



చర్ల ప్రభాతవార్త: సరిహద్దు భద్రత పట్ల అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి రోహిత్ రాజు అన్నారు. బుధవారం తెలంగాణ ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రాల సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన చెన్నాపురం, ధర్మారం సీఆర్పిఎఫ్ క్యాంపులను సందర్శించారు. ఈ సందర్భంగా సిఆర్‌పిఎఫన అధికారులను సరిహద్దు ఏజెన్సీ గ్రామాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల నిషేధిత సిపిఐ మావోయిస్టులు దాడికి పాల్పడిన ధర్మారం క్యాంపును సందర్శించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి అక్కడ ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టుల దాడిని పోరాట పటిమతో ఎదుర్కొని వారి కుట్రను భగ్నం చేసిన సీఆర్పిఫ్ అధికారులు, సిబ్బందిని ప్రశంసించారు. క్యాంపులలో విధులు నిర్వహి స్తున్న అధికారులకు, సిబ్బందికి మనోధైర్యాన్ని నింపారు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎస్పి వెంట ఓఎస్‌డి సాయి మనో హర్, ఏఎస్పి పరితోషన పంకజ్, సిఐలు రాజ గోపాల్, అశోక్, రాజువర్మ, ఎస్ఐలు టీవీఆర్ సూరి, నర్సి రెడ్డి, సిఆర్‌పిఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

## చర్ల మండలంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

చర్ల ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేసేందుకు గ్రామ పంచాయతీల వారీగా కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం చర్ల మండలంలోని గొంపల్లి గ్రామ పంచాయతీ ఆవరనలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ భద్రాచలం నియోజకవర్గ కో కన్వీనర్, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కోఆర్డినేటర్ బిట్రగుంట క్రాంతి కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియో ప్రసారాన్ని గ్రామ ప్రజలు వీక్షించారు. అనంతరం కో ఆర్డినేటర్ బిట్రగుంట క్రాంతి కుమార్, గ్రామ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ పథకాలతో లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, వైద్య సిబ్బంది, పోస్టల్ అధికారులు, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది, గ్రామ ప్రజలు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.